నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

సమూహ కవులు, రచయితలపై ఏబీవీపీ దాడి హేయం

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన సెక్యులర్ రైటర్స్ ఫోరం (సమూహ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాల్గొన్న కవులు, రచయితలపై ఏబీవీపీ కార్యకర్తలు చేసిన దాడి అమానుషమని ఈ సంఘటన ప్రజాస్వామ్యంపై గొడ్డలి పెట్టని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. సోమవారం హనుమకొండలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొట్ల చక్రపాణి మాట్లాడుతూ ఈ సదస్సులో ఈ అనేక అంశాలపై చర్చలు జరుగుతున్న సందర్భంలో ఏబీవీపీ కార్యకర్తలు దౌర్జన్యంగా సెనేట్ హల్ లోపలికి వెళ్ళి బ్యానర్ చింపి, సభను అడ్డుకొని డాక్టర్ పసునూరి రవీందర్, ప్రొఫెసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షూఫీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులపై దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ దాడి చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీపీఎం హనుమకొండ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. దాడి చేయడమే కాదు అక్కడ ఉన్న మహిళలపై అనుచితంగా వ్యవరించారని తెలంగాణ రాష్ట్రంలో యూనివర్శిటీలో విద్యార్ధి సంఘం పేరుతో ఏబీవీపీ ఆరాచాకాలు చేస్తోందని రాష్ట్రంలో ప్రశాంతంగా యూనివర్శిటీలలో అకడమిక్ వాతావరణం, భావప్రకటనను హరించే చర్యలకు పాల్పడుతున్నారని బీజేపీ అధికారంలోకి వచ్చిన నుండి స్వేచ్ఛ పైన కవులు ,రచయితలపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ తొత్తైన ఏబీవీపీ గుండాలు రచయితలు, కవుల మీద భౌతిక దాడులు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, టీ.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్ తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల బరిలో 42 మంది అభ్యర్థులు

- నియోజకవర్గ ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఎన్నికలో పోటిచేసెందుకు మొత్తం 42మంది బరిలోనిలిచారు. నామినేషన్‌లను పరిశీలించి 48 నామినేషన్లను ఆమోదించగా అందులో ఆరుగురు అభ్యర్థులు ఉప సంహరించుకున్నట్లువరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.ప్రావీణ్య తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో కేంద్ర సాధరణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో రిటర్నింగ్ అధికారి అభ్యర్దులకు గుర్తుల కేటాయింపు జరిపారు. అనంతరం ఎన్నికలో పోటిచేయనున్న అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి సూచనలు చేస్తూ రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీలకు ప్రత్యేకంగా ఎన్నికల సంఘంచే గుర్తులు కేటాయించిందని, గుర్తింపు పొందని, రిజిస్టర్ అవ్వని, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచించిన గుర్తులు నిబంధనల మేరకు తెలుగు అక్షరమాల ప్రామాణికంగా అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఒకే గుర్తును ప్ర తిపాదించిన ఇద్దరు అభ్యర్థులకు డ్రా పద్దతిలో గుర్తును కేటాయింపు చేశామని, ఎన్నికల సంఘం సూచించిన గుర్తుల్లో నుండి స్వతంత్ర అభ్య ర్థులకు గుర్తులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఆర్ఓ సంధ్యారాణి, ఎఆర్ఓ శ్రీనివాస్, ఏఆర్ఓ అశ్విని తానాజీ వాకడే రాధిక గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయం రామసురేందర్ భవన్ లో జరిగిన సమావేశానికి రంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్ లో జరిగే వరంగల్ పార్లమెంట్ స్థాయి సీపీఎం పార్టీ విస్తతస్థాయి సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య, పోతినేని సుదర్శన్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను గాలికివదిలేసిందన్నారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ రేట్లు రోజురోజుకీ పెరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కుట్రలతో కుతంత్రాలతో బీజేపీ పార్టీ కూల్చి వేస్తుందన్నారు. కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులను 4 లేబర్ కోడ్ లుగా కుదించి యాజమాన్యానికి మేలు చేసిందన్నారు ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ తీవ్రనిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమకు 400 సీట్లువస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు బహిరంగంగా మాట్లాడుతున్నారన్నారు. హిందూ ముస్లింల మధ్య భావోద్వేగారం రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్న బిజెపి అభ్యర్థిని చిత్తుగా ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల మాట్లాడుతూ మతాల మధ్య ఘర్షణ సష్టిస్తూ, ప్రజల మధ్య అనైక్యత పెంపొందిస్తూ పాలన సాగిస్తున్న బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. నేడు హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో జరిగే సన్నాహక సమావేశానికి కార్యకర్తలు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎంపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్, వలదాసు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం : పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజ లకు అందని ద్రాక్ష పండు లాంటి హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలను మరిచి తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు, రైతులకు అన్యాయం జరు గుతుందన్నారు. తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఇప్పటికీ అమలు చేయలేకపోవడం వారికున్న అవగాహ న లోపాన్ని ఎత్తిచూపుతోందని అన్నారు. రైతులు పండించే ధాన్యానికి ప్రతీ క్వింటాల్‌కు రూ.500లు ప్రోత్సాహకంగా అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యాసింగి పంట పూర్తి దశకు వచ్చినా కానీ అమలు చేయలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు రైతులు గుర్తుకు వచ్చి రుణమాఫీ చేస్తామంటూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పోడు భూములకు రైతుబంధు ఇ చ్చిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మోసపోయిన తెలంగాణ ప్రజలు తమ ఓటు హక్కుతో కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి కవితను భారీ మెజా రిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, జెడ్పిటీసీ బత్తిని స్వప్నశ్రీనివాస్, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమా ఉపేందర్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోతు సదర్‌లాల్, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంటులో మాటల యుద్ధం ... టార్గెట్‌గా 'కడియం'



- ఆ రెండు పార్టీలు ఒకటయ్యాయా..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకొని బీఆర్ఎస్, బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలకు పాల్పడుతుండడంతో అటు 'కడియం', ఇటు బీఆర్ఎస్,బీజేపీ నేతల నడుమ మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిత్వాన్నితొలుత డాక్టర్ కడియం కావ్యకు ప్రకటించారు. కొద్దిరోజుల అనంతరం కావ్య అభ్యర్థిత్వాన్ని తిరస్కరిస్తూనే బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు లేఖ రాయడం వెనువెంటనే తన తండ్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు కాంగ్రెస్‌లోచేరి ఆ పార్టీ అభ్యర్థి కావడంతో బీఆర్ఎస్ నేతలు 'కడియం'పై దూషణల పర్వానికి దిగారు. ఇందుకు తొలుత బీఆర్ఎస్‌ను వీడి 'కడియం', ఆ పార్టీని వీడిన అనంతరం మళ్లీ బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య 'కడియం'పై చేస్తున్న ఆరోపణలు దుమారం సృష్టిస్తున్నాయి. ఇదిలావుంటే బీఆర్ఎస్‌ను వీడి బిజెపి అభ్య ర్థిగా బరిలోకిదిగిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సైతం 'కడియం'ను లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు చేస్తుండడంతో ఈ ఎన్నికల్లో 'కడియం' టార్గెట్‌గా మారారు. 'కడియం' కేంద్రంగానే మాటల యుద్ధం పరాకాష్టకు చేరిం ది. బీఆర్ఎస్, బిజెపి నేతలు 'కడియం'నే లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు చేస్తుం డడంతో ఆ రెండుపార్టీల మధ్య చీకటి ఒప్పందం వుందేమో నన్న సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో అటు బీఆర్ఎస్, ఇటు బిజెపికి 'కడియం' లక్ష్యంగా మారాడు. ఈ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థుల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు పూర్వాశ్రమంలో బీ ఆర్ఎస్‌లో పనిచేసిన వారే కావడం గమనార్హం. తొలుత బీఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని పొంది అనంతరం ఆ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించి బిఆర్ఎస్‌ను వీడిన డాక్టర్ కడియం కావ్య, తన తండ్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ వర్గాలు జీర్ణించుకోలేక పోతున్నాయి. ఇదిలావుంటే అంతక్రితం బిఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, బీఆర్ఎస్ నాయకత్వం అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఖరారు చేసిన నేపథ్యంలో 'అరూరి' బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరారు. అంతకుముందు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని కావ్యకు ఖరారు చేసే అవకాశముందని భావించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన విషయం విదితమే. 'తాటికొండ' కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నాల్లో వున్న క్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యతిరేకించడంతో 'తాటికొండ' రాజకీయాలకు దూరంగా వున్నారు.

ఈ క్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తన కుమార్తె కావ్యతోపాటు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం, వెనువెంటనే కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఖరారు చేయడంతో అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి అభ్యర్థిగా రంగంలోకి దిగిన అరూరి రమేష్, కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకొని ఆరోపణలకు దిగారు. 'కడియం' బిఆర్ఎస్‌ను వీడిన నేపథ్యంలో మళ్లీ బీఆర్ఎస్‌కు చేరువైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య దుమ్ము రేపుతున్నారు. 'కడియం'పైకి మాజీ ఎమ్మెల్యే రాజయ్యను బిఆర్ఎస్ నేతలు అస్త్రంగా ప్రయోగిస్తున్నట్లు ప్రజల్లో చర్చ జరుగుతుంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య వ్యక్తిగత దూషణలకు పాల్పడుతుండడం పట్ల కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. బీఆర్ఎస్ నాయకత్వం కనుసన్నల్లోనే డాక్టర్ టి.రాజయ్య దూషణలకు దిగుతున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇదే కొనసాగితే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 'కడియం'కు మరికొంత సానుకూలత పెరిగే అవకాశం వుంటుందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు.

'కడియం'పై బిజెపి ఆరోపణలు

మాజీ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకొని ఆయనపై బీజేపీ ఉద్దేశపూర్వకంగానే మహాజన సోషలిస్టు పార్టీ అధినేత మంద కృష్ణను అస్త్రంగా వినియోగిస్తున్నారు. 'కడియం'పై తీవ్ర ఆరోపణలు చేస్తూ మంద క్రిష్ణ తరుచూ వరంగల్ నగరంలో విలేకరుల సమావేశాలను నిర్వహి స్తుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అటు బీ ఆర్ఎస్, ఇటు బిజెపిల ఆరోపణలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎప్పటికప్పుడు తనదైన శైలిలో తిప్పికొడుతున్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యపై చేస్తున్న ఆరోపణలను తీవ్రతరం చేస్తున్న విధానాన్ని పరిశీలిస్తే బీఆర్ఎస్, బీజేపీ నేతలు లోపాయికా రిగా పరస్పరం సహకరించుకుంటున్నట్లు కనిపిస్తుందని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. 'కడియం'ను దెబ్బతీయడానికి బీఆర్ఎస్ నేతలు అంతర్గతంగా బీజేపీకి సహకరించేలా చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారన్న ప్రచారం సైతం జరుగుతుంది. మంద కృష్ణ బీజేపీని గెలిపించాలని చేస్తున్న ప్రచారంపై ఆ సామాజిక వర్గంలోని మేధావులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయాలపై అటు ఉద్యోగులు, ఇటు సామాన్యుల్లోనూ పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండడం గమనార్హం. బిజెపిని ఎందుకు గెలిపించాలన్న విషయంపై సైతం ప్రజలు చర్చించుకుంటున్నారు. అణగారిన వర్గాలకు బిజెపి ఏం మేలు చేసింది ? అన్న కోణంలోనూ, ఆయా వర్గాల వెనుక బాటుకు ఏపార్టీ కారణమనే విషయంలోనూ లోతైన చర్చ జరుగుతుండడం గమనార్హం. ఇదిలావుంటే పలు ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థలు ప్రస్తుత రాజకీయాలపై, భారత రాజ్యాంగం పరిరక్షణపై పెడుతున్న సమావేశాలు సైతం అందరినీ ఆలోచింపచేస్తున్నాయి.

ఏదేమైనా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఇది మరింత పెరిగి యుద్ధ వాతావరణాన్ని తలపించే అవకాశం లేకపోలేదు.

ఎంపీ ఎన్నికల్లో మతోన్మాద మోడీని చిత్తుగా ఓడించండి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి రాములు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్మిక వ్యతిరేకి, మతోన్మాద మోడీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు పిలుపునిచ్చారు. సీఐటీయూ వరంగల్ జిల్లా సదస్సు సోమవారం ఉర్సుగుట్ట ఆర్ఎస్ భవన్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి మాలోత్ సాగర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష లౌకికశక్తులను బలపరిచి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కనీస వేతన కమిటీ తీర్మానం ప్రకారం సగటు కార్మికునికి రూ.26 వేలు చెల్లించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని ఈ కోడ్‌ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతారన్నారు. సమ్మె హక్కు, 8 గంటల పని విధానం కాలరాయబడుతుందన్నారు. అసంఘటిత కార్మికులకువర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు రూ.10వేలు పెంచాలన్నా బీజేపీ ఒప్పుకోవడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేలకోట్ల లాభాలను కట్టబెట్టేందుకు తెగబడిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన గడిచిన పదేళ్లలో 1.30లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ పార్లమెంటు సాక్షిగా కనీస మద్దతు ధర హామీ, ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు, నల్లధాన్ని వెనక్కి తెచ్చి పేదలకు పంచుతామని హామీలిచ్చి విస్మరించారన్నారు. హిందూ ముస్లింల మధ్య ఘర్షణలు పెంచుతూ రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగంచేస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలు , ప్రజాసంఘాలపై క్రూరమైన చట్టాలతో నిర్బంధిస్తుందన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి జన్ను ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు నాగపురి వెంకటేశ్వర్లు, గున్నాల ప్రభాకర్, ఓదెలు, అప్పాజీ, వాణి,రాజు, ఉపేందర్, నాయకులు యాదగిరి, ఇస్మాయిల్, రఘుపతి,జుబేదా, రవీందర్‌లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

- తాగునీటి సరఫరా పర్యవేక్షణ అధికారి డాక్టర్ గోపి



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ నగరంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పక్కఢ్బందీ చర్యలు చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తాగునీటి సరఫరా పర్యవేక్షణ అధికారి డాక్టర్ గోపి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నగరంలో తాగునీటి సరఫరాపై హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేలతో కలిసి జీడబ్ల్యూఎంసీ, పబ్లిక్ హెల్త్, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా త్రినగరిలో ప్రతీ రోజు ఎంత ఎంఎల్‌డీ నీటిసరఫరా చేస్తున్నారు ? తాగునీటి సమస్యలు ఏయే ప్రాంతాల్లో ప్రధానంగా ఉన్నాయి, నగరంలో ఎన్నివాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేసున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి గోపి మాట్లాడుతూ వేసవి కాలంలో నీటివినియోగం పెరిగి, భూగర్భ జలాలు తరిగిపోతున్నాయని ఇలాంటి సమయంలో నీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 66 డివిజన్లకు అవసరమైన తాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయని అధికారులు సమన్వయంతో పనిచేసిఎలాంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం రోజు 210 ఎంఎల్‌డీ తాగునీటిని సరఫరా చేయాలన్నారు. వేసవి పూర్తయ్యేంత వరకు అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయడం జరగదన్నారు.

తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులైనా తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే గంటల వ్యవధిలోనే మరమతులు చేసి నీటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగర పరిధిలో సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి అదనంగా నీరందించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్‌ఈ ప్రవీన్ చంద్ర, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజుకుమార్, రాజయ్య, బీఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి కబడ్డీ రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు

నవతెలంగాణ-నర్సంపేట

మినీ స్టేడియంలో మే 1 నుంచి 31 వరకు వేసవి కబడ్డీ రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ కోచ్ రవికుమార్ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్‌తెలంగాణ, జిల్లా కలెక్టర్ అండ్ చైర్‌పర్సన్ జిల్లా యూత్ అండ్‌స్పోర్ట్స్ అధికారి టీవీఎల్ సత్యవాణి అనుమతితో స్టేడియంలో కబడ్డీ రెజ్లింగ్ క్రీడా శిక్షణ శిబిరాలు నిష్ణాతులైన కోచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని చెప్పారు. ఉదయం 6 నుంచి 8 గంటలవరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందని ఆసక్తి కలిగిన క్రీడాకారులు పూర్తి వివరాలకై 3666623438, 6305271260 అనే సెల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అసైన్డ్ భూమి ఆక్రమణపై నోటీసులు బేఖాతర్ ..!

- చేతులు మారిన అతి విలువైన భూమి
- చర్యలు చేపట్టేందుకు అధికారులు వెనకడుగు

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో అతి విలువైన అసైన్డ్ భూములు ఎక్కడికక్కడా మాయమవుతున్నాయి. క్రయ విక్రయాలతో చేతులు మారుతున్న అసైన్డ్ భూములను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా నెక్కొండ రోడ్డు 702 సర్వే నెంబర్‌లోని అసైన్డ్‌భూమి అన్యాక్రాంతం కావడమే ఇందుకు నిదర్శనం. పట్టణంలో అతి విలువైన ఈ భూమి క్రమేపి చేతులు మారి భవనాలు నిర్మితమయ్యాయి. ప్రధాన రహదారి పక్కనే ఉన్న 30గుంటల అసైన్డ్ భూమిలో అమ్మకాలు, కొనుగోళ్లుసాగాయి. ఇటీవల 245 చదరపు గజాల విస్తీర్ణం స్థలంలో రేకుల షెడ్డు నిర్మాణం చేశారు. కొందరు ఆక్రమించడానికి ముందు డబ్బాలు, రేకు షెడ్డు వేసి క్రమేపి శాశ్వత నిర్మాణాలు చేపట్టి సొంతం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడ నిర్మాణం చేసిన రేకుల షెడ్డు కూడా అదే కోవలోకే తీసుకోవచ్చనే చెప్పాలి. కొద్ది రోజుల క్రితం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆక్రమిత స్థలాన్ని సందర్శించి వెంటనే రేకుల షెడ్డును తొలగించాలని అధికారులను డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసి తొలగించాలని హెచ్చరించారు. అయినప్పటికీ సదరు ఆక్రమణదారుడు నిర్ణీత గడువు ముగిసినా బేఖాతార్ చేస్తూ తొలగించలేదు.



అసైన్డ్ భూమి ఆక్రమణపై పగడ్బందీ చర్యలు చేపట్టడంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఊగిసలాటగా వ్యహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ స్థలాన్ని కొనుగోలు చేసిన వారి జాబితాలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు ఉన్నట్లు తెలుస్తుంది. రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు చర్యలు చేపట్టేందుకు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు స్పందించి రేకుల షెడ్డును తొలగించడంతో పాటు చేతులు మారిన 30 గుంటల అతి విలువైన స్థలాన్ని పీవోటీ యాక్టు ప్రకారం స్వాధీనం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

తొలగించకపోతే కూల్చేస్తాం: ఎండీ.రజాక్, ఏఆర్ఐ

అధికారుల ఆదేశానుసారం ఆక్రమిత అసైండ్ భూమిని సందర్శించి నిషేదిత బోర్డును అమర్చాం. ఇందులో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డును తొలగించాలని నోటీసుల జారీ చేశాం. కూల్చేస్తే నష్టం వాటిల్లుతుందని తానే తొలగిస్తానని యజమాని కోరాడు. నిర్ణీత గడువులోపు తొలగించలేనందున మున్సిపల్ అధికారుల సహకారంతో త్వరలో కూల్చేస్తాం.

కవులు, రచయితలపై ఏబీవీపీ దాడిని నిరసిస్తూ కేయూలో నిరసన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం కవులు రచయితలు కళాకారులపై ఏబీవీపీ చేసిన అరాచకపు భౌతిక దాడిని వామపక్ష,బహుజన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ దాడులను ఖండిస్తూ సోమవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ చేత బట్టి, నోటికి నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆధ్వర్యంలో కవులు, కళాకారులు ,రచయితలు "లౌకిక తత్వం -సాహిత్యం"అనే అంశంపై సెనేట్ హాల్ లో సదస్సు నిర్వహిస్తుంటే ఎబివిపి కి చెందిన వారు లోపలికివెళ్లి సభా వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్ ను చింపి, సభను, రచయితల ప్రసంగాలను అడ్డుకొని, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత ప్రొఫెసర్ కాత్యాయిని, సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన యువ రచయిత డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీ



మార్గరేట్ తదితరు లను అసభ్య పదజాలంతో దూషిస్తూ, భౌతిక దాడికి దిగడమే కాకుండా అక్కడి మహిళా రచయితలపై అనుచితంగా వ్యవహరించారని ఇది పూర్తిగా భావ ప్రకటన స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య హక్కుల పై జరిగిన దాడిగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో కలిసిమెలిసి జీవిస్తున్న వివిధ వర్గాల ప్రజల మధ్య లౌకిక, ప్రజాస్వామిక వాతావరణాన్ని దెబ్బతీయటమే ధ్యేయంగా ఎబివిపి, ఆర్ఎస్ఎస్ సంస్థలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని వివిధ యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘం పేరిట ఎబివిపి అనేక అరాచకాలు, ఆకత్యాలకు ఒడిగడుతున్నదన్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రశాంతమైన అకాడమిక్ వాతావరణం భావ ప్రకటనను ధ్వంసం చేసే విధంగా విద్యార్థులు,కవులు, రచయితలపై దాడులకు పూనుకుంటున్నా ఎబివిపి చర్యలను విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి, యుఎస్ఎఫ్ఐ రాష్ట్రప్రధాన కార్యదర్శి మాదం తిరుపతి, కేయూ రీసర్చ్ స్కాలర్ బి.నరసింహారావు, భాషబోయిన సంతోష్, మాలోత్ రాజేష్, పిడిఎస్ యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీనా సుల్తాన్ , వివిధ వామపక్ష, రంజిత్, చరణ్, మహేష్, వంశీ, హరీష్, గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు విధిగా ఓటు వేయాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-నయీంనగర్

రాబోయే ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ఆదేశాల మేరకు సోమవారం వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద ప్రోగ్రాం అధికా రులు, డాక్టర్లు, సిబ్బందితో కలసి డీఎంహెచ్ఓ డాక్టర్.బి. సాంబశివరావు స్వీప్ అవగాహన ర్యాలీని ప్రారంభించి ప్రధానరోడ్డుపై మానవ హారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ మే 13 వ తేదీన జరిగే లోక్‌సభ ఎన్నికలలో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందన్నారు.ఎన్నికలలో ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం నుండి ప్రధాన రోడ్డు గుండా ప్ల కార్డులు, నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు, డాక్టర్లు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్మోహన్ రావు, డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు ఎన్‌సిడి అధికారి డాక్టర్ ఉమా శ్రీ, వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గీతా, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్ వైసర్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ



భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో అసమానతలను రూపుమాపడానికి సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేసి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా రూ పొందించాలని విసికే రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్‌లు డిమాండ్ చేసారు. డిబిఎఫ్ అధ్వర్యంలో చెపట్టిన భారత రాజ్యాంగ ప్రచారోద్యమంలో భాగంగా సోమవారం హను మకొండలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా రూపొందించాలని, కేంద్ర ఎన్నికలు-దళితుల అకాంక్షలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిలకర శ్రీనివాస్,చుంచు రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చుతామని ప్రకటిస్తు ,రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్దంగా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ లను అగ్రకులాలకు అమలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల హక్కులను కాలరాస్తున్న బీజేపీని ఓడించాల న్నారు. కుల గణన చేయడం లేదన్నారు. దేశ వ్యాప్త ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులుతగ్గిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ అవలంభించిందన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, 41 సిఆర్‌పి రద్దు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. భూ సంస్కరణలను అమలు చేసి భూమి లేని పేదలకు హక్కుగా భూ పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో బిసి స్టడి ఫోరం వ్యవస్థాపక కన్వీనర్ సాయినినరేందర్, రైల్వే జాక్ చైర్మన్ కొండ్ర నర్సింగరావు, సోమ రామ్మూర్తి, కొమ్ముల కరుణాకర్, మాదాసి సురేష్, జైసింగ్ రాథోడ్, నున్నా అప్పారావు, మచ్చ దేవేందర్, కన్నం సునీల్,చాపర్తి, కేడల ప్రసాద్, తెలంగాణ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్ రావు ప్రశాంత్ పై న్యూసెన్స్ కేసు నమోదు

తహశీల్దారు ముందు బైండోవర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

డయల్ హండ్రెడ్ ఎమర్జెన్సీ సర్వీస్ ని మిస్ యూజ్ చేస్తూ పదే పదే కాల్ చేస్తూ పోలీస్ సిబ్బందిని ఇబ్బంది పెట్టిన వంగపహడ్ కు చెందిన శ్యామ్ రావు ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి తహసీల్దార్ చల్ల ప్రసాద్ ముందు బైండోవర్ చేసినట్లు ఇన్ స్పెక్టర్ జువ్వాజి సురేష్ తెలిపారు. ఇన్ స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వంగపహడ్ కు చెందిన శ్యామ్ రావు ప్రశాంత్ అనే వ్యక్తి తన తండ్రికి ఇదే గ్రామానికి చెందిన ముస్కు వీరేశం అనే అతను రూ.1.50 లక్షలు ఇవ్వాలి. ఈ విషయంలో ఈ నెల 27న డయల్ 100కి రెండుసార్లు ఫోన్ చేయగా డ్యూటీలో ఉన్న బ్లూ కోల్ట్స్ ఆఫీసర్స్ వెళ్లి వివరాలు తెలుసుకొని అది సివిల్ వివాదం సివిల్ కోర్టును సంప్రదించాల్సిందిగా తెలిపారు. అయినప్పటికీ సదరు వ్యక్తి అట్టి సివిల్ వివాదంలో తిరిగి ఈనెల 28న ఐదుసార్లు, 29న మరొక ఐదుసార్లు ఫోన్ చేసినట్లు తెలిపారు. పోలీసు వారు డయల్ 100 చేసిన ప్రతిసారి ఆ కాల్‌కి అటెండ్ అయి ఈ వివాదం సివిల్ వివాదం కావున సివిల్ కోర్టును సంప్రదించాల్సిందిగా తెలియజేసినప్పటికీ పోలీసువారి విలువైన సమయాన్ని వృథా చేయడమే కాకుండా ఈ వివాదంలో ప్రతివాది ముస్కు వీరేశంకు ప్రాణాపాయం తలపెట్టే అవకాశం ఉన్నందున ముందస్తుగా అతన్ని ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హసన్‌పర్తి తహశీల్దార్ ప్రసాద్ ఎదుట బైండోవర్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్టు ఇన్ స్పెక్టర్ సురేష్ తెలిపారు.

కేయూలో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో గత ఆదివారం కవులు, రచయితలపై జరిగిన దాడిని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు ఖండించారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సులో వక్తలు ప్రసంగిస్తుండగా వారిపై ఏబీవీపీ వారు చేసిన దాడి అప్రజాస్వామికం అన్నారు. ఏ విషయంపైనా భిన్నాభిప్రాయం వ్యక్తం చేయడమంటే భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని అర్థమన్నారు. సాహిత్యపరంగా చర్చ జరుగుతున్న సమయంలో కవులు, ప్రజాస్వామికవాదులు రచయితలపై చేసిన భౌతిక దాడి కాకతీయ యూనివర్సిటీలో హిందూ మతోన్మాదుల అరాచకాలకు నిదర్శనం అన్నారు. గతంలో చైతన్య కాలేజ్ లైబ్రరీపై దాడి చేసి పుస్తకాలను ధ్వంసం చేసిన చరిత్ర ఈ సంఘ నాయకులది అన్నారు. యూనివర్సిటీలో ప్రజాసామిక వాతావరణం ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లర్ ను ఆయన డిమాండ్ చేశారు.

క్యాంపస్‌లో మతోన్మాద దాడులను ఎండగట్టాలని లౌకిక ప్రజాస్వామిక విద్యార్థి సంఘాలను ఆయన కోరారు.

ఏబీవీపీ గూండాల దాడి హేయం : వలివుల్లా ఖాద్రీ

నిన్న వరంగల్ కాకతీయ యూనివర్సిటీ సెనెట్ ఆడిటోరియం లో జరిగిన లౌకిక విలువలు-సాహిత్యం అనే సదస్సులో ఫాసిస్టు మూకలు ఏబీవీపీ గూండాలు, ప్రముఖ కవులు ప్రొఫెసర్ కాత్యాయిని, డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్‌కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్ మీద దాడి చేసి గాయపర్చి, సదస్సును అడ్డుకోవడాన్ని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లు, దాడి చేసిన వారిని గుర్తించి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ వలి ఉల్లా ఖాద్రీ, డిమాండ్ చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఘటనా పూర్వపరాలను విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని, రాష్ట్రంలో మతోన్మాద శక్తుల ఎదుగుదలను అడ్డుకునేందుకు వామపక్ష లౌకిక సామాజిక ప్రగతిశీలశక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : డీటీఎఫ్

కాకతీయ యూనివర్సిటీ లో "లౌకిక విలువలు- సాహిత్యం" అనే అంశంపై "సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్" నిన్న ఆదివారం నిర్వహిం చిన రాష్ట్ర స్థాయి సదస్సులోకి ఎబివిపి,ఇతరసంఘ్ పరివార్ శక్తులు జొరబడి దాడి చేయడాన్ని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస రెడ్డి,హనుమకొండ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె.భారతి తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాల మేరకు భావప్రకటనాస్వేచ్ఛలోభాగంగా అభిప్రాయా లను పంచుకోవడానికి, వెల్లడించడంలో భాగంగా రోజురోజుకు పతనమవు తున్న రాజ్యాంగంలోని లోకిక విలువలను కాపాడుకోవాలనే తపన ఉన్న కవులు, రచయితలు,మేధావులు కలిసి సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ ఏర్పడి కొన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.

పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-దామెర



మండలంలో బీఆర్ఎస్, బీజేపీ నుండి కాంగ్రెస్ లోకి చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది. సోమవారం దామెర మండలంలోని వెంకటాపూర్ గ్రామం నుండి దాదాపు 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.

గోల్కొండ శ్రీనివాస్, గోల్కొండ రజనీకాంత్, బుస రాజు, మూర్తల మధు, బాబురావు, గోల్కొండ రవి, కుమార్ స్వామి, పంచగిరి రాజు ,ఇటికాల బాబురావు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అభ్యుదయ కవుల సదస్సుపై మతోన్మాదమూక దాడి అమానుషం



- కేవీపీఎస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి టి.ఉప్పలయ్య

నవతెలంగాణ-హనుమకొండ

సమూహ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన సదస్సుపై ఫాసిస్టు బిజెపి, ఏబీవీపీ, కార్యకర్తల దాడులు అమానుషమని ఇలాంటి దాడులను దళిత, బహుజన, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు ఖండించాలని ఉప్పలయ్య పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్ లను లక్ష్యంగా చేసుకుని చేసిన బీజేపీ దాడిని ముక్తకంఠంతో అందరూ ఖండించాలని ఇది కొద్దిమంది మేధావుల మీద జరిగిన దాడి కాదని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణించి బీజేపీ దాని అనుబంధ విద్యార్థి సంఘాలు మతోన్మాద ముసుగులో, రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ తన మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఎజెండాను బలవంతంగా ఈ దేశ ప్రజలపై రుద్దడానికి, ఇలాంటి దాడులకు పాల్పడుతుందని స్పష్టం చేశారు. తన విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన చాలామంది మేధావులను హత్యలు చేసి, కొందరిని జైల్లో పెట్టారని ఈరోజు లౌకిక అభ్యుదయ రచయితలు కవులపై, మహిళలు అని కూడా చూడకుండా ఈ మతోన్మాద గుండాలు దాడులు చేయడాన్ని మేము తీవ్రంగా పరిగణిస్తున్నామని పోలీసు యంత్రాంగం కూడా వారిపట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం చాలా దారుణమని, ఇంతవరకు వారిని అరెస్టు చేయకపోవడం పోలీసుల తీరుకు నిదర్శనమని వెంటనే వారిని అరెస్టు చేసి, కేంద్ర యువ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, ఇతర రచయితలు కవులపై దాడులు చేసిన గుండాలపై ఎస్సీ , ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం వచ్చినప్పటి నుండి దేశంలోని అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ప్రేమ వివాహం చేసుకుంటే కుల దురహంకార హత్యలు 50 శాతం పెరిగాయని, దళితులు తినేఆహారంపై, పెళ్లి ఊరేగింపుల పైన ఆంక్షలు విధిస్తూ మతోన్మాద గుండాలు తన తన ఫాసిస్టు మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. వరంగల్ నగరంలో విద్యా కేంద్రంగా, ఉద్యమాలకు పుట్టినిల్లుగా, మేధావులకు నిలయంగా ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇలాంటి దాడులు జరగడం దురదష్టకరమని, లౌకిక విలువల పట్ల బిజెపి దాని అనుబంధ సంస్థలకు ఉన్న అసలు రూపం బయటపడిందని, రాబోవు ఎన్నికలలో బిజెపి మతోన్మాద విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని వర్గాల ప్రజలకు విస్తతంగా ప్రచారం చేసి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించేందుకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ కార్యచరణ రూపొందిస్తున్నట్లు అన్నారు.

ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, మాజీ జిల్లా అధ్యక్షులు జన్ను సాంబయ్య, హర్షం రామ్ కి, సదానందం, ఇస్లావత్ రవీందర్ పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడేందుకే కాంగ్రెస్‌కు మద్దతు

- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ



నవతెలంగాణ-హన్మకొండ

రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకారి ప్రధాని నరేంద్రమోదీ అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. సీపీఐ బలపరచిన వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ హంటర్ రోడ్‌లోని డీ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ ఈడీ, సీబీఐ, ఐటీ, జ్యుడీషియరీ లాంటి వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని తనమాట వినని ఇతర పార్టీల నాయకులను మోదీ జైలుకు పంపిస్తున్నాడన్నారు. మరో వైపు మోదీ అధికారంలోకి వచ్చాక ఆర్థిక నేరగాళు పెరిగిపోయారని, 2014 నుండి పదేళ్ల కాలంలో 29మంది ఆర్థిక నేరగాళ్లు10 లక్షల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టారని అన్నారు. ఈ ఆర్థిక నేరగాళ్లలో ముస్లింలు ఎవరూ లేరని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ హోల్ సేల్ గా అమ్మకానికి పెట్టాడని, మోదీ హయాంలో అంబానీ, ఆదానీ ప్రపంచ కుబేరులుగా మారారని అన్నారు.

కాంగ్రెస్ వస్తే మంగళ సూత్రాలు మిగలవని మాట్లాడే హక్కు మోదీకి లేదని, తన భార్య మంగళ సూత్రాలనే గౌరవించని మోదీకి ఇతరుల గురించి ఎందుకని ప్రశ్నించారు. మోదీ తో చీకటి దోస్తానా వల్లనే రాష్ట్రంలో కేసీఆర్ ఓడిపోయారని, కమ్యూనిస్టులను దూరం పెట్టి కేసీఆర్ ప్రజలకు దూరం అయ్యారన్నారు. కేసీఆర్ నయవంచకుడని, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల తరువాత బీజేపీలో చేరతారని తలకాయ ఉన్న వారెవరూ మాట్లాడరని, ఆయనకు ఆ అవసరమే ఉండదని అన్నారు. తాము దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే ఆత్మహత్యా సాదృశ్యమే అవుతుందని చెప్పారు. మోదీకి అధికార దాహం ఎక్కువగా ఉంటుందని, దేశాన్ని తన పదవి కోసం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకు కూడా వెనుకాడడం లేదన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం వదులుకున్నారని గుర్తు చేశారు. కేసీఆర్ గతంలో సీపీఐకి ఉన్న ఒక్క ఎమ్మెల్యేనూ లాక్కున్నాడని, మునుగోడు ఉప ఎన్నికలలో తాము మద్దతు ఇచ్చినా మోసం చేశారని విమర్శించారు. ప్రజల తరుపున నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టు లేనని, తాము పోటీ చేయకున్నా దేశాన్ని ముందుకు నడిపించేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని చెప్పారు.

కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదిలంగా ఉంటుందని, ఎరుపుకు మరణం లేదన్నారు. తాను కూడా వామపక్ష భావ జాలంతోనే పెరిగానని, సీపీఐ, సీపీఎం లే తనను రాజకీయంగా నిలబెట్టాయని చెప్పారు. నేడు దేశానికి మోదీ రూపంలో పెను ప్రమాదం పొంచి ఉందని, తప్పుదారిన బీజేపీకి ఓటు వేస్తే పేదల బతుకులు ఆగం అవుతాయని అన్నారు.

లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మహిళ గా 40 ఏళ్ల తర్వాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే పోటీ చేసే అవకాశం వచ్చిందని అలాంటి రాజ్యాంగాన్ని మోదీ మారుస్తామ ని అంటున్నారని, అందుకే బీజేపీ అధికారంలోకి రావద్దని అన్నారు. రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని కాపాడే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కేయూలో నిన్న జరిగిన మేధావులు రచయితల సభపై మతోన్మాద శక్తులు దాడి చేశారని, రేపు మళ్లీ అధికారంలోకి వస్తే ఇదే పరిస్థితి అంతటా ఎదురవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎర్రజెండ ఎర్రజెండ ఎన్నియలో.. ఎర్రెర్రనిదీ జెండ ఎన్నీయలో అంటూ పాట పాడి ఉత్తేజ పరిచారు.

ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, బి.విజయసారథి, టి.వెంకట్రాములు, టి.విశ్వేశ్వరరావు, జిల్లాల కార్యదర్శులు సిహెచ్ రాజారెడ్డి, కె.రాజ్‌కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్.అశోక్ స్టాలిన్, బీఆర్ లెనిన్, పి. సుగుణమ్మ, షేక్ బాషుమియా, మద్దెల ఎల్లేష్, పనాస ప్రసాద్, బుస్సా రవీందర్ దండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్సీను అధిక మెజార్టీతో గెలిపించాలి : నాయిని



నవతెంగాగాణ-హనుమకొండ

కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థిగా తీన్మార్ మల్లను భారి మెజారిటీతో గెలుపించాని నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలను మరిచి చిలక పలుకులతో మళ్లి రోడ్ షోలతో ప్రజల ముందుకు వస్తున్నాడన్నారు. కేసీఆర్ వరంగల్ జిల్లాకు ఏం ఒరగబెట్టావని ఓట్లు అడిగేందుకు వస్తున్నావని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో వరంగల్ జిల్లా కు ఒరిగింది ఏమి లేదని 20 ఏండ్లు రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమం పేరు ఎత్తడానికి అర్హుడవి కాదని ఎద్దేవా చేశారు. ఉద్యమకారులను అరిగోసపుచ్చుకున్న కేసీఆర్ కు ఉద్యమం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి గౌరవించిందన్నారు. ప్రొఫెసర్ కోదండరాంకు సముచిత స్థానం కల్పించిందన్నారు. ఇది ఉద్యమకారుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ది అన్నారు. గిట్టుబాటు ధరల కోసం రైతులు గల మెత్తితే ఖమ్మంలో సంకెళ్లు వేయించిన ఘనత కేసీఆర్‌దన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తామన్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బోడడిన్న అతని అనుచరులు వివిధ డివిజన్‌ల నుండి సుమారు 500 మంది హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, ఈవి.శ్రీనివాస్‌రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పనాకిషన్ కుమార్, జక్కుల రవీందర్‌యాదవ్, మానసరాంప్రసాద్, గుంటి శ్రీనివాస్, మామిండ్ల రాజు, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు, నలుబోల సతీష్, కూర వెంకట్, బంక సరళ, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో పట్టభద్రులు గెలిపించాలని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండకు వచ్చిన తీన్మార్ మల్లన్న తో ఎన్నికల సన్నాహ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి తీరుతుందన్నారు గత ప్రభుత్వం ఉద్యోగస్తులకు గాని నిరుద్యోగులకు గాని ఇలాంటి పట్టించుకున్న పాపాన పోలేదు నిరుద్యోగులు పట్టబదులందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉందని ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయ్ కుమార్, నాయకులు మర్త వరుణ్ బాబు, రవీందర్ ఇతరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ లేని గారడి మాటలను నమ్మవద్దు : గండ్ర

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో గ్యారెంటీ లేని గారడి మాటలతో మోసం చేసి అధికారం చేపట్టిందని, పార్లమెంట్ ఎన్నికలలో కూడా గారడీ మాటలతో అధికారం చేజిక్కించుకోవడానికి గారడి మాటలు మాట్లాడుతున్నారని, ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని మైలారం, పెద్దకోడపాక, పత్తిపాక, హుస్సేన్ పల్లి గ్రామాలలో సోమవారం ఉపాధి హామీ పనుల ప్రదేశాల వద్దకు వెళ్లి కూలీలను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ జ్యోతి కూలీలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 100 రోజులు పూర్తయిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు అరికిళ్ళ ప్రసాద్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఎంపిటిసి గడిపే విజయ విజయ్‌కుమార్, నాయకులు జయపాల్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, అమ్మ అశో క్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-సుబేదారి



రక్తదానం ప్రాణదానంతో సమానం అని 49 డివిజన్ కార్పోటర్ మానస రాంప్రసాద్ అన్నారు. ఉదయం 6గంటలకు 49 వ డివిజన్ ఆర్ట్స్, సైన్స్ కళాశాల హనుమకొండ గ్రౌండ్స్ లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దొంతి తిరుపతి రెడ్డి ఆహ్వానం మేరకు 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ దంపతులు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి భార్యాభర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మానస రాంప్రసాద్ మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న అనేక మంది వ్యాధిగ్రస్తులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందనీ అన్ని దానాల కంటే రక్తదానం చాలా గొప్పదని వారు తెలిపారు. ఒక మంచి స మాజ నిర్మాణంలో ఇలాంటి రక్తదాన శిభిరం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మానస రాంప్రసాద్ ,వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, బ్లడ్ డోనార్స్ ,రెడ్ క్రాస్ సొసైటీని, వారి సేవలను కొనియాడుతూ అభినందించారు.

సమూహ సదస్సుపై ఏబీవీపీ కార్యకర్తల దాడి

సభ వేదికపై దూసుకు వచ్చి బ్యానర్ల చించివేత

కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత రవీందర్ పై దాడి

నవతెలంగాణ-హన్మకొండ



హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెనెట్ హాల్లో ఆదివారం జరిగిన సమూహ సదస్సులో ఆదివారం సమూహ నిర్వాహకులకు ఏబీవీపీ కార్యకర్తల మధ్య తీ వ్ర ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు ముష్టి ఘాతాలకు దిగబడ్డారు ఏబీవీపీ కార్యకర్తలు అకారణంగా సదస్సులో ప్రవేశించి నానా హంగామా సష్టించారు. సమూహ ఆధ్వర్యంలో 'లౌకిక విలువలు-సాహిత్యం' అనే అంశంపై సదస్సు నిర్వహించగా ఈ సదస్సును ఏబీవీపీ కార్యకర్తలు, పలువురు విద్యార్థులు అడ్డుకున్నారు. సదస్సు ముగుస్తుండగా కొంతమంది ఏబీవీపీ కార్యకర్తలు రచయితల ప్రసంగాలను అడ్డుకున్నారు. సదస్సు నిర్వహణకు ఎవరు అనుమతిచ్చారంటూ నిర్వాహకులను బెదిరించారు. సభా వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్లను చించివేశారు. ఈ క్రమంలో సమూహ కో-కన్వీనర్ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్‌కుమార్, సూఫి, కవిత్రి మార్గరెట్‌ను అసభ్య పదజాలంతో దూషించారు. విషయం తెలిసి అక్కడికి వచ్చిన పోలీసులు ఏబీవీపీ కార్యకర్తలను బలవంతంగా బయటకు పంపించారు.

అనంతరం సదస్సును ముగించుకొని రచయితలు బయటికి వస్తుండగా అక్కడే వేచి ఉన్న దాదాపు 30 మంది ఏబీవీపీ శ్రేణులు వారిని అడ్డగించి రచయితల వద్ద ఉన్న పుస్తకాలను బలవంతంగా గుంజుకుని చించివేశారు. ప్రధానంగా సమూహ బాధ్యులు పసునూరి రవీందర్, నరేష్ కుమార్‌లపై భౌతిక దాడులకు దిగి వారిని కింద పడేసి కాళ్లతో తన్నారు. ఈ దాడిని సమూహ కో-కన్వీనర్లు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, మెట్టు రవీందర్, పసునూరి రవీందర్ తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యంపై పెనుదాడి అని ఇది ఇలాగే కొనసాగితే దేశంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగం కనుమరువుతుందన్నారు. ప్రగతిశీల ఉద్యమాల కేంద్రమైన వరంగల్ లో కవులపై ఇలాంటి దాడి జరగడాన్ని అందరూ ఖండించాలని రాబోయే ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు.

ఆకలితో ఉన్న పేదలకు ఆసరాగా నిలబడాలి

- హోటల్ స్వాగత్ గ్రాండ్ యజమాని పాడి గణపతి రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆకలితో ఉన్న పేద వారికి పట్టెడన్నం పెట్టి ఆసరాగా నిలబడినప్పుడే అది మానవత్వం అనిపించుకుంటుంది హోటల్ స్వాగత్ గ్రాండ్ యజమాని పాడి గణపతి రెడ్డి అన్నారు. సోమవారం తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఆవరణ రోగులకు, వారి బంధువులకు అన్నదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక కార్యక్రమంలో ఎంతో ఖర్చు చేస్తామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వా రా పేదలకు అన్నదానం చేస్తే వారికి కడుపు నిండా భోజనం దొరకడమే కా కుండా మనం ఇతరులకు ఆదర్శంగా నిలిచి మరెంతో మంది పేదలకు ఆస రాగా నిలబడిన వారమవుతామన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని హుస్సేన్‌పల్లికి చెందిన లడే రాజేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి ఆయన చిత్రపటానికి పు ష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, గంగుల మనోహర్ రెడ్డి, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు - స్వాగతించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దెస్క్

మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పడమటింటి భాస్కర్‌తో పాటు 20 మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతన్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో పాటు మంచుప్పుల గ్రామనాయకులు గ్యార ఎల్లయ్య, పడమటింటి కొండయ్య, కాకర్ల యాకయ్య, కాకర్ల కుమార్, జోగు పరశురాములు, బండపల్లి వెంకన్న, గోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా వడ్లూరి మౌనిక



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియోజక వర్గ కేంద్రానికి చెందిన వడ్లూరి మౌనికను జిల్లా మహిళా అధ్యక్షురాలు నియమించినట్లు నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని మౌనికకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం పని చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల, గ్రామ నియోజక వర్గ నాయకులకు మౌనిక కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను బొంద పెట్టాలి

- రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం
- గ్రామాధ్యక్షులే కాంగ్రెస్ పార్టీకి పునాది
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-దెస్క్

కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ, రాజ్యాంగాన్ని రద్దు చేస్తామన్న బీజేపీని, 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్ఎస్‌ను పార్లమెంటు ఎన్నికల్లో బొందపెట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం పార్టీ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన గ్రామాధ్యక్షులు, మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ దేశాన్ని నాశనం చేసిందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నేటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభిస్తే, ఉపాధి హామీ పనులను మేము ప్రారంభించామని బిజెపి చెప్పుకోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. 10 ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని, ప్రజా సంపదను కొల్లగొట్టి నియంత పాలనను కొనసాగించిందని విమర్శించారు. ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడం బీఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీకి పునాదులని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. రైతుబంధు దుర్వినియోగం కాకుండా, అర్హులైన రైతులకు రైతుబంధు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు లక్ష మెజారిటీ ఇవ్వాలని పిలుపు నిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేయాలని, కాంగ్రెస్‌లోకి వచ్చే వారిని స్వాగతించాలని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుండడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అయోమయానికి గురవుతున్నాడని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల ముఖ్య నాయకులు అనుముల మల్లారెడ్డి, గంగు కృష్ణమూర్తి, చిలువేరు కృష్ణమూర్తి, పులి గణేష్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల మండలాధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, గాదెపాక భాస్కర్, లావుడ్యా భాస్కర్ నాయక్, బైకాని ఐలేష్ యాదవ్, బండి పెళ్లి మణెమ్మ, మండల నాయకులు గడ్డం యాకాసోమయ్య, జలగం కుమార్, కమ్మగాని నాగయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, గొనె మహేందర్ రెడ్డి, చిలువేరు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



పోరాటాలతోనే హక్కుల సాధన

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

పోరాటాలతో రైతులు తమ హక్కులను సాధించుకోవచ్చు అని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సోమవారం జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోళ్లను సీపీఎం జిల్లా కమిటీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ అధికారులు వారం రోజులు మార్కెట్‌కు తాళం వేయడం అనాలోచిత చర్య అన్నారు. సీపీఎం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు, హమాలీలు, దడువాయిలు, చాటావాలా కలిసి పోరాటం చేయడంద్వారానే తిరిగి మార్కెట్‌తాళం తీయించుకోగలిగామన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో రైతులకు మద్దతు ధర లభించడం సంతోషకరమన్నారు. నాణ్యతతో కూడిన ధాన్యాన్ని మార్కెట్‌కి తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్, హమాలీ సంఘం నాయకులు రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- ఓటర్లు ప్రలోభాలకు లొంగకూడదు
- కేంద్ర ఎన్నికల పరిశీలకురాలు బండారి స్వాగత్ రన్వీర్ చంద్

నవతెలంగాణ-దెస్క్

పోలింగ్ కేంద్రాల్లో ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఓటర్లకు తాగునీటి సౌకర్యంతో పాటు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రన్వీర్ చంద్ ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌తో పాటు పాలకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాలకుర్తి నియోజకవర్గం ఏఆర్ఓ, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బండారి స్వాగత్ రన్వీర్ చంద్ మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు లొంగకూడదని సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఓటర్లు సకాలంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వృద్ధులకు, వికలాంగులకు రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికలను సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్, ఎలక్షన్ డిటి రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఫిషర్ మ్యాన్ కమిటీ ఎన్నికలు

నవతెలంగాణ-లింగాలగణపురం

స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర, మెట్టు సాయి కుమార్ ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదేశాల మేరకు లింగాలగణపురం మండలం ఫిషర్మెన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉదారి సతీష్ ఆధ్వర్యంలో సోమవారం నేలపోగుల, గుమ్మడవెల్లి గ్రామాల్లో కమిటీ వేశారు. నేలపోగుల గ్రామ శాఖ అధ్యక్షుడుగా మైల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కట్ల సాయి, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, గౌరవ అధ్యక్షుడుగా సాయిలు, కమిటీ సభ్యులుగా సతీష్, రాజేష్, సోమయ్య, ఉప్పలయ్య, గుమ్మడవెల్లి గ్రామాధ్యక్షుడుగా పిట్టల ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, ఉపాధ్యక్షుడుగా ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పిట్టల రాజు, ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య గ్రామాధ్యక్షుడు ప్రవీణ్, మైల రాజకుమార్ పాల్గొన్నారు.



అంగన్వాడీలో వార్శికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో అంగన్వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో వార్శికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యుఓ జయంతి మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌లను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు మహిమదాసు ఉపలక్ష్మి, మాధవి, ఆశాలు, శ్రీదేవి, ధనలక్ష్మితో పాటు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



లింగాలఘనపురం : మండలంలోని మంథోని గూడెం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న తండ్రి సోమవారం మృతి చెందారు. వారి మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి తెలిపారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు చిక్కుడు వెంకటేష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిపై విరిగిపోయిన ఇనుప పట్టీలు..!

- పగలు రాత్రి తేడా లేకుండా వాహన ప్రమాదాలు
- బ్రిడ్జిపై బీటి వేయాలని కోరుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి నుండి జనగామ జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారి అయిన కొల్కొండ ఏరు బ్రిడ్జిపై గత ఆరు సంవత్సరాల క్రితం వేసిన రెండు పిల్లర్ల మధ్య స్లాబ్ జాయింట్‌పై ఇనుప పట్టీలు కొన్ని విరిగిపోగా మరికొన్ని ఊడిపోయి పెద్ద అగాథం ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ ప్రధాన రహదారిపై నిత్యం రోడ్డు రవాణ సంస్థ బస్సులే కాకుండా, మార్కెట్‌కి వెళ్లే ట్రాన్స్పోర్ట్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు కూడా వందల సంఖ్యలో ప్రతినిత్యం ప్రయాణాలు చేసే వాహనాలు నిత్యం ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు నెలకొంటున్నాయని ప్రజలు అంటున్నారు. బ్రిడ్జి వేసిన కాంట్రాక్టర్ మెయింటెన్స్ కాలపరిమితిఅయిపోయిందా..? ఉందా..? తెలియని పరిస్థితి కూడా నెలకొంది. లేదా ప్రభుత్వమైనా అధికారులతో బ్రిడ్జి మరమ్మత్తులు ఎందుకు చేయడం లేదని జనం ప్రశ్నిస్తున్నారు. రెండు పిల్లర్ల మధ్య గల స్లాబుపై పట్టీలు లేకపోవడంతో పెద్ద అగాధం ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెండు పిల్లర్ల మధ్య ఏర్పడిన అఘాతం పూర్తి చేయుటకు ఇనుప పట్టీలు పరిచి రోడ్డుపై బీటీ వేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

వాహనాలు స్కిడ్ అవుతున్నాయి :



అనుముల అంజనేయులు, ఆటో డ్రైవర్

ఐరన్ పట్టీలు పోయి రెండు పిల్లర్ల మధ్య ఖాళీ స్థలం ఎక్కువ ఉండడంతో ఆటోలు పక్కకు తిరిగి పడిపోతున్నాయని, వెంటనే కొత్త పట్టీలు అమర్చి బ్రిడ్జిపై బీటీ పోయాలి. పట్టీలు లేకపోవడంతో వాహనాల బేరింగులు ఊడిపోతున్నాయి.



దండు యాకన్న, వాహనదరుడు

రెండు జాయింట్ల మధ్య పట్టీలు లేకపోవడంతో ఒకేసారి స్పీడ్ బ్రేకర్లగా పడడం వల్ల వాహనాల బేరింగులు ఎగిరిపోతున్నాయి. రెండు సంవత్సరాలు నడవాల్సిన బేరింగు ఆరు నెలలలోపే విరిగిపోతున్నాయి.

వెంటనే బ్రిడ్జిపై మరమ్మత్తులు చేపట్టాలి :



బేల్లీ ఐలయ్య, ద్విచక్ర వాహనదారుడు

బ్రిడ్జిపై వేసిన ఇనుప పట్టీలు బ్రిడ్జి నిర్మించిన రెండు సంవత్సరాలకే ఒకటొకటి లేచిపోవడం జరిగింది. ప్రస్తుతం నాలుగు జాయింట్ల మధ్య అసలే పట్టీలు లేకుండా అరఫీటు మందం ఖాళీ స్థలం ఉండడంతో వాహనాలు నడపడం ప్రమాదకరంగా ఉంది. పగలు రాత్రి తేడా లేకుండా నిత్యం వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే బ్రిడ్జి మరమ్మతులు పూర్తి చేయాలి.

మరిపెడలో మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర

- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- అభివాదం చేసుకుంటూ వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్
- స్వాగతం పలికిన ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యా
- బస్సులో ఖమ్మం వెళ్లిన కవిత



నవతెలంగాణ-మరిపెడ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపే ధ్యేయంగా, నూతన ప్రభుత్వం లోపాలను ఎత్తి చూపుతూ గత పదేళ్లుగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ యాత్ర కొనసాగుతోంది. అందులో భాగంగా ఆదివారం వరంగల్ పట్టణంలో కార్నర్ మీటింగ్ ముగించుకుని సోమవారం ఖమ్మం కార్నర్ మీటింగ్‌కు బస్సులో తొర్రూరు, మరిపెడ మీదుగా వెళ్లారు. ఈ క్రమంలో మానుకోట ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు ఆధ్వర్యంలో నియోజవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ బస్సు యాత్రను చూసేందుకు మరిపెడకు తరలివచ్చారు. ఈ సందర్భంగా మరిపెడలో బస్సు కాసేపు ఆగగా డోర్నకల్ ప్రజానీకానికి, నాయకులకు కేసీఆర్ బస్సులో నుంచి అభివాదం చేశారు. అనంతరం మానుకోట ఎంపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత మాజీ సీఎంతో కలిసి బస్సులో ఖమ్మం కార్నర్ సభకు తరలివెళ్లారు. ఈ యాత్ర తిలకించేందుకు మరిపెడ ఆర్అండ్ బీ అతిథి గృహానికి భారీసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. అయితే మరిపెడ మండల కేంద్రానికి చేరుకునే ముందు ఎల్లంపేట స్టేజి వద్ద 10నిముషాలు ఆగి టీ షాపు వద్ద ఆగి టీ తాగారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, దేశపతి శ్రీనివాస్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఉన్నారు. రోడ్ షోలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మానుకోట ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు, డోర్నకల్ యువనేత రవిచంద్ర, జిల్లా జెడ్పీ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, ఏడు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమా...? బీజేపీ ప్రభుత్వమా...?

- కాకతీయ యూనివర్సిటీలో

బీజేపీ దాడులను ఖండిస్తూ నిరసన



నవతెలంగాణ-బయ్యారం

వరంగల్ నడిబొడ్డున కాకతీయ యూనివర్సిటీ సెక్యూలర్స్ ఆఫ్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో సమూహ సదస్సు నిర్వహిస్తుండగా బీజేపీ మతోన్మాద సంస్థలు మూకుమ్మడిగా దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం మండల కేంద్రం పార్టీ కార్యాలయం ఎదుట, గంధంపల్లి సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మతోన్మాద ఫాసిస్టు మూకల దాడిని పోలీసులు అడ్డుకోకపోగా వారి దాడికి సహకరించడాన్ని సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య తీవ్రంగా ఖండించారు. స్వదేశీ దేశభక్తి ముసుగులో దేశాన్ని పాలిస్తున్న ఫాసిస్ట్ మతోన్మాదులు దేశాన్ని రెండు వర్గాలుగా విభజించారని, బడా కార్పొరేట్ సంస్థలకు ఆదానీ అంబానీలకు మోడీ, అమిత్ షాలు సిఈఓలుగా పనిచేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షాలు లేకుండా ప్రశ్నించే వారిని గొంతు నొక్కి ప్రజాస్వామ్యవాదులు మేధావులను జైల్లో నిర్బంధిస్తున్నారని, అవసరమైతే సిబిఐ, ఈడిలను ముఖ్యమంత్రిపై ప్రయోగించి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతూ జైలలో నిర్బంధిస్తున్నారని, అంతే కాకుండా ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టేందుకు గ్రేహౌండ్స్ దళాలను ఆదివాసి, గిరిజన, దళితులు, ముస్లింలు, క్రిస్టియన్స్ హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మన ధర్మశాస్త్రం అమలు చేసేందుకు మెజార్టీ పేరుతో కుట్రలు, కుతంత్రాలు బహిరంగంగానే ప్రకటనలు చేయడం అత్యంత దుర్మార్గమని, రాబోయే ఎన్నికలలో బీజేపీ దానిని అనుసరిస్తున్న పార్టీలకు ప్రజలు, ప్రజా స్వామికవాదులు, మేధావులు, తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)న్యూడెమొక్రసీ ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ, మాదంశెట్టి నాగేశ్వరరావు, పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, యుగంధర్, మహేష్, బీరెడ్డి సంగన్న, ఏనుగుల మురళి, వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గౌరారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని మాలోతు కవిత గెలుపు కొరకు మే 1న బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు నాయక్ అన్నారు. సోమవారం ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వజ్జ భద్రయ్య, సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య, మాజీ సర్పంచ్ తాటి వెంకన్న, మాజీ ఉపసర్పంచులు యాదనాల మహేశ్వరి, నాయకులు యాకుపాషా, దేవి వెంకన్న, దేవనబోయిన శ్రీను, శ్రీరామ్ శెట్టి సాంబయ్య, నిమ్మల రామారావు, బట్టు మధుకర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మరిపెడ మండల ఆదివాసీ ఎస్టీ అధ్యక్షులుగా అజ్మీర శ్రీను

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల ఆదివాసీ కాంగ్రెస్ (ఎస్టీ-విభాగం) మండల పార్టీ అధ్యక్షులుగా అజ్మీర శ్రీనును నియమించినట్లు మండలాధ్యక్షుడు పెండ్లి రఘు వీరారెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ చైర్మన్ శివాజీరావు మోగే జి, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఆదివాసీ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

నవతెలంగాణ-గార్ల

మానుకోట పార్లమెంట్ సభ్యులుగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్ కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ సోమవారం మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో ఉడుగుల కుంట చెరువులో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో దేశం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో మతోన్మాదం రోజుకు రోజు పెరిగిందని, సంపన్నులు మరింత సంపన్నులుగా మారారాని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఉసురు తీశారాని ఆవేదన వెలిబుచ్చారు. పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులకు ఏలాంటి ప్రయోజనాలు చేకూర్చని బీజేపీ ప్రభుత్వ పాలనకు రానున్న ఎన్నికలలో చరమగీతం పాడాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి కిషన్ నాయక్, కిషన్, రామారావు, మోహన్, రాహుల్, రాజేష్, జల్లి, మాన్సింగ్, భద్రు, భీముడు, శ్రీను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో ఉదయం 8 గంటలకు జరగనున్న అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకల్లో కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించనున్న మేడే ఉత్సవాల్లో సీఐటీయూ అనుబంధ సంఘాల సంఘటిత, అసంఘటిత కార్మికులు, కర్షకులు, ప్రజలు, సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు సమయపాలన పాటించి మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-గూడూరు

మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశం వాడివిడిగా కొనసాగింది. సోమవారం ఎంపీపీ బానోత్ సుజాత మోతీలాల్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ శాఖల నుండి అధికారులు పాల్గొన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు మిషన్ భగీరథ అధికారులు చొరవ చూపాలని, పలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు ఇప్పటికే అలాగే ఉన్నాయని తక్షణమే పరిష్కరించాలని పలువురు సభ్యులు కోరారు. మండల కేంద్రంలో వైన్ షాపుల్లో మద్యం బెల్ట్ షాపులకి విక్రయిస్తున్నారని నియంత్రణ చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం కోరారు. విద్యుత్ సమస్య ఎక్కడికక్కడే ఉన్నాయని పలుమార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గుండెంగా ఎంపీటీసీ బోడ కిషన్ అన్నారు. తక్షణమే విద్యుత్ సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల నుండి హాజరైన అధికారులు తమ నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరమల్లు, సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సన్నాహక సమావేశం - హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బయ్యారం

మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మే 4న మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో జరుగు బహిరంగ సభను ఉద్దేశించి నాయకుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరామ్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరం కనకయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘం నాయకులు, మాజీ సర్పంచులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టిన బీజేపీని ఓడించండి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టిన బీజేపీని, మోడీని ఓడించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పిలుపు నిచ్చారు. సోమవారం జ్యోతి బస్సు నగర్ కాలనీ రెండు శాఖల పరిధిలో సీపీఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం దివిటిసుజాత అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీని ఓడించేందుకు ఏర్పడిన ఇండియా కూటమిలో సీపీఎం ప్రధాన భాగస్వామి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల పరిపాలనలో దేశంలో నిరుద్యోగం 47 ఏళ్ల గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజల ఆదాయం తగ్గిపోయి ఖర్చులు పెరిగిపోయి బతుకు దిన దిన గండం లాగా మారిందన్నారు. ప్రభుత్వం కేవలం కార్పొరేట్లకు అనుకూలంగా మాత్రమే పరిపాలన సాగిస్తుందన్నారు. ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలను అక్రమ కేసులో అరెస్టులు చేస్తున్నదని తెలిపారు. నేడు ఉన్న పరిస్థితుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి షేర్ల శ్రీనివాస్, కోణం యాదగిరి, వీరగాని కృష్ణ, ఎస్కే కాజాబి, గుగులోతు సుజాత, శిల్మోజు పార్వతమ్మ, గాజుల సుధాకర్, పాశం వెంకన్న, బొల్లుజు అనంత చారి, కోనం యశోద, కాసాని స్వరూప పాల్గొన్నారు.

మేడే వేడుకలను విజయవంతం చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మేడే వేడుకలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మిక వర్గాలకు మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేడే అంతర్జాతీయ కార్మిక వర్గాల ఐక్యతకు సంకేతమని కార్మిక వర్గ చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటైన చరిత్రకు సాక్ష్యమే ఎనిమిది గంటల పని దినమని, 138 ఏళ్ల క్రిందట కార్మికులు సాగించిన వీరోచిత పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి హక్కులు దక్కాయన్నారు. మేడే శ్రమజీవుల విజయనినాదమన్నారు. కానీ కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను సంస్కరణల పేరుతో పాలకవర్గాలు కాలగర్భంలో కలపాలని చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండేలా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఎనిమిది గంటల పని దినాలను ప్రభుత్వాలు 12 గంటలకు మార్పు చేశాయన్నారు. ప్రభుత్వాలకు ఆదాయం సమకూర్చే పబ్లిక్ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి సామాజిక భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మేడే వేడుకల్లో హమాలీ, కూలి, అంగన్వాడి, ఆశ, రిక్షా, ఆటో కార్మికులతో పాటు అన్ని వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



138వ మేడే ఘనంగా నిర్వహించాలి


- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-మరిపెడ

కార్మికులు తమ శ్రమకు తగ్గ వేతన పోరాటానికి స్ఫూర్తినిచ్చే 138వ మేడేను ఘనంగా నిర్వహించాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను మరిపెడ (బంగ్లా)లోని మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలో చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని ఐదుగురు కార్మికుల ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగా ఎనిమిది గంటల పని అమల్లోకి వచ్చిందని నేడు మోడీ సర్కార్ 12 గంటల పనిని అమలుకు పూనుకోవడం జరుగుతుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కార్మిక వర్గం మోడీ సర్కార్‌కు తగిన గట్టి గుణపాఠం నేర్పాలని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 72 కనీస వేతనాల జీవోలను నిజ వేతనం కంటే తక్కువ వేతనంగా నిర్వహిస్తూ గెజిట్ విడుదల చేయటం సిగ్గుచేటని అన్నారు. వెంటనే వాటిని సవరించి కనీస వేతనాలు 26,000గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య రామ్లాల్ బావ్ సింగ్, శ్రీను, శంకర్, శ్రీను, ఎల్లమ్మ, పద్మ, నీలమ్మ, ప్రమీల, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో ఉద్యోగ, ఉపాధి కరువు

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మరిపెడ

బీజేపీ పదేళ్ల పరిపాలనలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఎఫ్‌సీఐ గోదాం దగ్గర సీపీఐ మరిపెడ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన గావిస్తున్న బీజేపీ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించకపోగా, యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంతేగాక వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు బరితెగించి కట్టబెడుతు, మత విద్వేషాలను రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నించే బీజేపీకి, తెర వెనక మిత్రుడైన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని ఓటర్లను కోరారు. ఈ నేపథ్యంలోన మే 3న మానుకోటలో జరిగే పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అభ్యర్థి బలరాం నాయక్‌లు హాజరవుతున్నారని కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రషీద్, పట్టణ నాయకులు మల్లెపాక యాకయ్య, నారాయణ, సైదులు, వెంకటేష్, కార్తీక్, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-దంతాలపల్లి

మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) కింద పని చేస్తున్న కూలీలకు వారం లోపు కూలీ డబ్బులు చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. ఉపాధి హామీకూలీల సమస్యలు పరిశీలన చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మండలంలోని కుమారికుంట్ల గ్రామంలో కూలీలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ రోజు కూలీ రూ. 600 చెల్లిస్తూ 8 గంటల పనిని చేయించాలని, కొలతలు లేకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు ఉండాలని అన్నారు. జాబ్ కార్డులో తప్పులను సరి చేస్తూ ప్రతి కార్డుపై కూలీకి 300 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధుల దుర్వినియోగం అవుతున్నాయనే పేరుతో ఈ పథకాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఆధార్ అనుసంధానం పేరుతో పని ప్రదేశంలో ప్రారంభం, ముగింపులో వేలిముద్రలు వేయాలని ఇంకా రకరకాల షరతులు విధించడం అందులో భాగమేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సౌకర్యం లేక కూలీల పని నమోదు ఇబ్బందిగా మారుతుందని, వేతనాల బకాయి వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు సిగ్గేమ్ యాకయ్య మాట్లాడుతూ కూలీలకు చట్టంలో పేర్కొన్నట్లుగా పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాప్రంథా) తొర్రూర్ సంయుక్త మండలాల కార్యదర్శి చింతా నవీన్, పివైఎల్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఏరుకొండ ప్రవీణ్, యాకయ్య, శ్రీను, జిల్లా నాయకులు ఉప్పలయ్యతో పాటు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ మూడు రోజులు కాదు...

ఐదు రోజులు నడపాలి...

- కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి - మార్కెట్ ముందు రైతుల ధర్నా
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాజన్న, సుధాకర్ డిమాండ్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను ఐదు రోజులపాటు రెగ్యులర్‌గా నడపాలని, మార్కెట్లో మంచినీరు, సబ్సిడీ భోజనం, వేసవికాలం కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి మార్కెట్ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గునగంటి రాజన్న, నల్లపు సుధాకర్ మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమైన సందర్భంగా మార్కెట్‌కు వరి, అపరాలు ఇతర వ్యవసాయ దినుసులు పెద్ద మొత్తంలో వస్తున్నాయని, ఈ సమయంలో మార్కెట్‌ను వారానికి మూడు రోజులే నడుపుతామని అధికారులు ప్రకటన చేయడం సబబు కాదని ఆయన అన్నారు. మార్కెట్‌ను రెగ్యూలర్‌గా నడిపి రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ఈ సీజన్లో మార్కెట్‌ను మూడు రోజులు నడపడం ద్వారా వ్యాపారులకు, చిల్లర కాంటా వారికి సహకరించినట్లు అవుతుందని ఆయన అన్నారు. అలాగే మార్కెట్లో విపరీతంగా ఎండలు కొడుతున్న ఈ సమయంలో మంచినీరు, ప్రభుత్వం ఐదు రూపాయల సబ్సిడీ భోజనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను తక్షణం అధికారులు పరిష్కరించాలని, లేని పక్షంలో రాబోయే కాలంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలి : సురేష్ బాబు



నవతెలంగాణ-తొర్రూరు

సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థుల ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలని సాయిరాం డిగ్రీ కళాశాల ముందు సివైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా ఫలితాలు విడుదల చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ బాబు, విద్యార్థులు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గత మూడు నెలల క్రితం జరిగిన ఒకటి, మూడు, ఐదవ సెమిస్టర్ డిగ్రీ పరీక్షల్లో భాగంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న సాయిరాం డిగ్రీ కళాశాల బిఏ, బిజెడ్‌సి, బీఎస్సీ మూడవ సంవత్సరం విద్యార్థులు దాదాపు 200 మంది పరీక్షకు హాజరైతే కేయూ ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదలైనెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫలితాలు రాక సాయిరాం డిగ్రీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో, కాకతీయ యూనివర్సిటీ ఫీజుల దోపిడీతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడేశారని ఆరోపించారు.ఆరవ సెమిస్టర్ పరీక్షలు వచ్చేనెల 6 నుండి ప్రారంభం కానున్న తరుణంలో ఇప్పటి వరకు ఫలితాలు విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని, పై చదువులకు ఇబ్బందులు పడుతున్నామని తీవ్ర మనోవేదనకు గురవుతున్నామన్నారు. సాయిరాం డిగ్రీ కళాశాల యాజమాన్యం ఇంటర్నల్ మార్కులు కలపకుండా యూనివర్సిటీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థుల ఫలితాలు నిలిపివేశారని అన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫోన్లు కూడా ఎత్తడం లేదని, కలవడం కూడా లేదని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ సంప్రదించాలనుకుంటే వారి యొక్క వివరాలు వెబ్‌సైట్‌లో సరైన విధంగా లేవని అన్నారు. ఇప్పటికైనా కేయూ అధికారులు కళ్లు తెరిచి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పవన్, మనోజ్, రమేష్, శివ, ఉదయ్, వెన్నెల, హారిక, జాస్మిన్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు

- మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

ప్లాస్టిక్‌పై సమరం సాగించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సోమవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాల్లో సోదాలు నిర్వహించారు. వారికి సుమారుగా 500 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జులై 1,2022 నుండి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే అన్నారు. భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు, గ్లాసులు, ప్లేట్లు, ఇయర్ బర్డ్స్, వాడిన నిలువ చేసిన దిగుమతి చేసుకున్నా పంపిణీ చేసినా వెయ్యి నుండి 25 వేల రూపాయల వరకు జరిమానాలు విధిస్తామన్నారు. వారి షాపు లైసెన్సులు రద్దు చేయబడతాయని అన్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది వీధి వ్యాపారులకు జ్యూట్ బ్యాగులను అందజేశారు. ఇక నుండి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నామని, ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని దీనికి ప్రతీ ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. 2019 మున్సిపల్ చట్ట ప్రకారం ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణాలపై ఇకనుంచి ముమ్మరంగా తనిఖీలు చేపడతామని మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, లేని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందని అన్నారు. దుకాణయజమానులు తడి,పొడి చెత్తను వేరుచేసి తమ సొంతడబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు.షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని, నియమాలను ఉల్లంఘించిన వారికి వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని గిర్నితండా, ఎన్టీఆర్‌నగర్, కట్టకాలువ తండా, బ్రహ్మంగారి తండాల్లో గుడుంబా స్థావరాలపై మూకుమ్మడిగా సోదాలు నిర్వహించి ధ్వంసం చేశారు. ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యంలో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలంలోని గిర్నితండా, అమీనాపురం, ఎన్టీఆర్‌నగర్, కటుకాలువ తండా, బ్రహ్మంగారి గుడి తండా గ్రామాల్లో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్‌ఫోర్స్ మహబూబాబాద్, గూడూరు ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 కేసులు నమోదు చేసి, ఆరుగురిని అరెస్టు చేశారు. 130 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 3600 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగేశ్వర్ రావు, టాస్క్ ఫోర్స్ సీఐ నీరజ, గూడూరు సీఐ భిక్షపతి, ఎస్ఐ రాజేశ్వరి, రజిత, కిరీటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





అగ్ని ప్రమాదంతో పంట నష్టం

నవతెలంగాణ-బయ్యారం

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పంట నష్టమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని రెడ్యాతండ గ్రామం వ్యవసాయ భూముల్లో అగ్ని ప్రమాదంతో బాబోత్ బీమాకు చెందిన రెండు ఎకరాల శ్రీ గంధం చెట్లు, బాబోత్ రామకోటికి చెందిన మూడు ఎకరాల మొక్కజొన్న పంట, రెండు వ్యవసాయ బోర్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతులు పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/తొర్రూరు

విద్యుత్ షాక్‌తో పాడి గేదే మృతి చెందిన సంఘటన వెలికట్ట శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన బసన బోయిన కుమారస్వామికి ఉన్న పాడి గేదె ఉదయం మేత మేస్తూ వెలికట్ట చెరువు కింద మత్తడి వాగులో నీళ్ల కోసం వెళ్ళింది. కరెంటు వైర్లు తెగి వాగులో పడ్డాయి.పాడి గేదేనీళ్లు తాగుతున్న క్రమంలో విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌కు గేదే నీళ్లలో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. మేత కోసం వెళ్లిన పెద్ద పాడి గేదే విద్యుత్ వైర్లకు తగిలి మృతి చెందిందని, ప్రతిరోజు సుమారు 8 లీటర్ల పాలు ఇచ్చేదని, గేదె విలువ సుమారు రూ.80 వేలుఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కుమారస్వామి కోరారు.





ఆయిల్ పామ్ సాగును మరింత పెంచాలి

- జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆయిల్ ఫామ్ సాగును మరింత పెంచి రైతులు లబ్ధి పొందాలని జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న అన్నారు. సోమవారం మండలంలోని హరిపిరాల ఆయిల్ ఫామ్ నర్సరీ, క్షేత్రస్థాయి పర్యటన జిల్లాలో ఉన్న ఉద్యానవన అధికారులతో కలిసి పర్యటించారు. ఆయిల్ ఫామ్ అధికారులు, బిందు సేద్య ప్రతినిధులు వేసవి కాలంలో ఆయిల్ ఫామ్ తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో ఆయిల్ ఫామ్ చెట్ల చుట్టూ జనుము రెండు వరుసగా వేసుకొని మల్చింగ్ విధానాన్ని అనుసరించి ఉదయం 9 గంటల లోపు బిందు సేద్యం ద్వారా మొక్కలకు నీళ్లు ఇచ్చినట్లయితే ఎండ వేడిని తట్టుకొని, ఎరువులను బిందు సేద్యం ద్వారా నీటిలో కరిగించి పంపినప్పుడు ఖర్చు తగ్గుతుందని మొక్కకు పూర్తిగా ఎరువులు అందుతాయని రైతులకు వివరించారు. అలాగే ఆయిల్ ఫామ్ నర్సరీలో రిజిస్టర్‌లను సరిచేసి ఆల్ఫా మొక్కలను కల్లింగ్ విధానం ద్వారా నిర్మూలించడం, వచ్చే వానా కాలానికి మొక్కలు సరిపడా సిద్ధంగా ఉండాలని నర్సరీ యజమానులకు సూచించారు. ప్రస్తుతం నర్సరీలో 3,40,000 మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇవి మనకు 6 నుంచి 7 వేల ఎకరాలకు సరిపోయే విధంగా ఉన్నాయని ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు తొందరగా పేరు నమోదు చేయాల్సిందిగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవనాధికారి రాకేష్, విష్ణు, అనిత, అరుణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో మూడు గ్రూపులుగా ప్రచారం

- బలరాం నాయక్ గెలుపు కోసం ఎవరి ప్రయత్నం వారిది

నవతెలంగాణ-గూడూరు

మండల కాంగ్రెస్‌లో ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ భారీ మెజార్టీతో గెలిపించడం కోసం ఎవరు ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఇప్పటికే గూడూరు మండలంలో మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మాజీ మండలాధ్యక్షులు ఆధ్వర్యంలో వేరువేరుగా ఎవరికి వారే విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఎండల తీవ్రతతో మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఉదయం ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో విస్తృత పర్యటన, ప్రచారం చేపట్టారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ ఆధ్వర్యంలో...

మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టి వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం లైన్ తండా, కోబల్ తండా, వడ్డెరగూడెంలలో ఇంటింటా తిరుగుతూ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఉపాధి హామీల వద్ద ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా మహిళా అధ్యక్షురాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో...

రాములు తండాలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేపట్టారు. పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ పథకం పనుల వద్ద ప్రచారం చేశారు. బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకటి ఉప్పలయ్య గౌడ్, మండల నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, కన్నబోయిన వెంకన్న, హెచ్.శివ, నూనవత్ శ్రీకాంత్, బాలు, మోహన్, చందులాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆధ్వర్యంలో...

మాజీ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, గూడూరు మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం చిర్రగుంట తండాలో ప్రచారం చేపట్టారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిర్రకుంట తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాణోత్ రవి నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



బలరాం నాయక్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ మరిపెడ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

దేశంలో కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టేందుకు ఏర్పాటునకు ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిషలు కృషి చేయాలని,అందులో భాగంగానే మానుకోట పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బలరాం నాయక్‌ను గెలిపించేందుకు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ మరిపెడమండలాధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంపై మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు షేక్ తాజోద్దీన్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త క్షేత్ర స్థాయిలో ఖచ్చితంగా పని చేయాల్సిందేనని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, జిల్లా నాయకులు ఐలమల్లు, గంగయ్య, మండల నాయకులు కొట వెంకట్ రెడ్డి, దస్రు, తూట నర్సిరెడ్డి, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, రవీందర్, వెంకన్న, విజయ్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ప్రచారం

నవతెలంగాణ-కొడకండ్ల

దేశంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే నరేంద్ర మోడీతోనే సాధ్యమని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం విజయ సంకల్ప యాత్రలో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి లేక రామ్మోహన్ రెడ్డి, మండలాధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం ఏప్రిల్ 30, 2024 www.navatelangana.com

ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టొద్దు

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



ఫిర్యాదులను పెండింగ్‌లో ఉండకుండా చూడాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన 11మంది ఫిర్యాదు దారుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. సివిల్ వివాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సీఐ, ఎస్ఐలు పరిశీలించి చట్టపరంగా పరిష్కరించాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

చెక్ పోస్టుల్లో తనిఖీ

నవతెలంగాణ-ములుగు



స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ఎస్టి) చెక్ పోస్టులను ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్‌గోపాల్ తనిఖీ చేశారు. మంగళవారం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని 109 ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో మల్లంపల్లి, వెల్తుర్లపల్లి క్రాస్‌రోడ్‌లోని స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ఎస్టి) చెక్ పోస్టులను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాంకుమార్‌గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యపరిశీలకులు రామ్‌కుమార్‌గోపాల్ ఎస్ఎస్టి సిబ్బందితో మాట్లాడుతూ పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీ చేసే సమయంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ విజయ భాస్కర్, సబ్‌ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్, ఎస్ఎస్టి సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికి, రాష్ట్రానికి బీజేపీ చేసిందేమీ లేదు

మత విద్వేషాలతో మోడీ నీచ రాజకీయాలు

ఓట్లు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీకి లేదు

ప్రజలు, మేధావులు అప్రమత్తం కావాలి

కాంగ్రెస్ పార్టీతోనే లౌకికవాదానికి రక్షణ

కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

సీపీఐ(ఎం), సీపీఐ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం

నవతెలంగాణ-భూపాలపల్లి

దేశానికి, రాష్ట్రానికి బీజేపీ చేసిందేమీ లేదని మత విద్వేషాలతో మోడీ నీచ రాజకీయాలు చేస్తున్నాడని, రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర కుట్ర పన్నుతున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం)కార్యాలయంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరమి రాజ్‌కుమార్‌ల తో కలిసి ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీకి లేదని, ప్రజలు మేధావులు అప్రమత్తం కావాలన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గట్టి బుద్ధి చెప్పాలనీ, కాంగ్రెస్ పార్టీతోనే లౌకికవాదానికి రక్షణ అని వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం అని నరేంద్ర మోడీ చేసిన హామీలు అధికారంలోకి వచ్చిన ఏ ఒక్కటి అమలు కాలేదని విమర్శించారు. మోడీ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు 400రోజులుగా ధర్నాలు చేపడుతున్నా కనికరించకుండా 760మంది రైతుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలన్నీ మేధావులు కళాకారులు ప్రజాస్వామ్యవాదులు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు పాలించి మిగులు రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేసిందని తీవ్రంగ విమర్శించారు.

వరంగల్ పరిసర ప్రాంతాలలో ఉన్న భూములను కబ్జాలు చేసి పేదల దున్నుకునే భూములను కాజేసి అక్రమాలకు పాల్పడి వారి ఆస్తులను కాపాడుకోవడానికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా వస్తున్నారని అలాంటి వ్యక్తులకు ఓటర్లందరూ కలిసి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. లౌకిక విధానానికి రాజ్యాంగబద్ధంగా కట్టుబడి ఉండాలని ప్రజాస్వామ్యవాదులు కళాకారులు కార్మికులు సంఘటితమై ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ మిత్ర పక్షాల పార్టీ అభ్యర్థులను కడియం కావ్య, పెద్దపల్లి పార్లమెంట్ గడ్డం వంశీకష్ణను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నేడు రేగొండలో జరిగే జన జాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారిక ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ శాఖ కార్యదర్శి మూట పలుకుల రమేష్, సీపీఐ(ఎం) పట్టణ అధ్యక్షులు వెలిశెట్టి రాజయ్య, సిఐటియు సింగరేణి కాలర్స్ వర్కర్స్ యూనియన్ శాఖ కార్యదర్శి కంపేట రాజయ్య, సిపిఐ పట్టణ అధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, సిపిఐ, సిపిఎం నాయకులు నాయకులు వేముల శ్రీకాంత్, ఆకుదారి రమేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను త్వరగాపరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖకు సంబంధించినవి (20), ఇతర శాఖలకు సంబంధించినవి (08) మొత్తం (28) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జీతో కలిసి స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్‌రెడ్డి, డిఆర్ డిఓ శ్రీనివాస్‌కుమార్, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, డిఎం సివిల్ సప్లయి రాంపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డిడబ్ల్యూఓ స్వర్ణలత లీనినా, ఎల్డిఎం రాజ్ కుమార్, డిఈఓ పాణిని, డిసిఓ సర్దార్‌సింగ్ పాల్గొన్నారు.



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 18 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లికి వీఐపీల తాకిడి

హీటెక్కుతున్న రాజకీయాలు

నేడు రేగొండకు సీఎం రేవంత్ రాక

జన జాతర సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర, ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

పార్లమెంట్ ఎన్నికల వేళ భూపాలపల్లికి వీఐపీల తాకిడి మొదలైంది. నేడు (మంగళవారం) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మొదటి దఫా పర్యటనకు రానున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో జరగనున్న జనజాతర సభకు పాల్గొననున్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ముఖ్యనేతల రాకతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జిల్లా కేంద్రంలో సమావేశాలు ఏర్పాటు చేసి ఒకరిపై మరొకరు విమర్శలు దాడి చేస్తూ మాటల యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ఎక్కుపెట్టి ముప్పెట దాడి చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వంద రోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్‌పై దాడి చేయడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆరుగ్యారంటీలకుగాను ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామని, అగస్టు 15నాటికి రైతుల రుణమాఫీ కూడా మాఫీ చేస్తామంటూ హామీ ఇస్తునే బీఆర్ఎస్, బీజేపీలపై దుమ్మెత్తిపోశారు.

హీటెక్కుతున్న రాజకీయం...

ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధంతో భూపాలపల్లి రాజకీయాలు హీటెక్కుతున్నాయి. అటు కాంగ్రెస్ పార్టీ బీజేపీ, బీఆర్ఎస్‌పై దాడి చేస్తుండగా, బీజేపీ, కాంగ్రెస్ బీఆర్ఎస్ దాడి చేస్తున్నది. బీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీలపై దాడి చేస్తున్నది. కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకుండానే తెలంగాణ రాష్ట్రంకు తీవ్రంగా అన్యాయం చేస్తుందని అటు కాంగ్రెస్, ఇటు టీఆర్ఎస్ దాడి చేస్తున్నారు. బయ్యారం



ఉక్కుపరిశ్రమ విభజన హామీలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అయినా... నరేంద్రమోడీ అధికారం పదేండ్ల నుంచి కొనసాగుతున్నా... తెలంగాణ యువత, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని కాంగ్రెస్, బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శలు చేస్తున్నాయి.బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో నేడు సీఎం జన జాతర సభలో బీజేపీ, బీఆర్ఎస్‌పై విమర్శలు చేయనున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎస్పీ

నేడు సాయంత్రం మూడు గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో జరిగే జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారు. దీంతో సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరే సభ స్థలాన్ని పరిశీలించారు. సభకు వివిధ రూట్లలో వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రాంతాలను చదును చేయాలని బాధ్యులకు సూచనలు చేశారు.



సైబర్ నేరాలపై అవగాహన అవసరం

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

మేడారం, కామారంలో అవగాహన సదస్సు

నవతెలంగాణ-తాడ్వాయి

సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మేడారం, కామారం గ్రామాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ ఓఎల్ ఎక్స్ పేటీఎం గూగుల్ పే ఫోన్‌పే కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాల గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైంకు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లుప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని సూచించారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని ఇతరత్రా ఆశ చూపి ఆన్లైన్ ద్వారా డబ్బులు ఇరవేస్తారని, అలాంటి వ్యక్తులు పంపే మెసేజ్లకు స్పందించొద్దన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీసులు ఆర్మీ రమేష్, పూజారి రమేష్, జాజ సాంబయ్య, తేజస్విని, డ్వాయి పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



మానవ హక్కుల దినోత్సవం జరిపించాలి

అంబేద్కర్ యువజన సంఘం వినతి

నవతెలంగాణ-గణపురం

మానవ హక్కుల దినోత్సవం జరిపించాలని సోమవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ మురళీధర్‌రావుకు వినతిపత్రం అందించారు. అబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గణపురం మండల పరిధిలోని గ్రామాల్లో దళితుల స్థితిగతులు నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు, కుల వ్యవస్థ లేకుండా చేయడం కోసం ప్రతి నెల 30న మానవ హక్కుల దినోత్సవం జరిపించాలని కోరారు. దళితులను చైతన్యవంతులు చేయడానికి ప్రభుత్వ పథకాలు వారి హక్కులు తెలుసుకోవడం కోసం అవగాహనా సదస్సు ఏర్పాటు చేయాలని కోరారు. కుల మతాలకతీతంగా అవగాహన కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు దూడపాక శ్రీనివాస్ చిలువేరు ఉదయాకర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలించాలి

సీడీపీఓ హేమలత

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

బాలికలకు బాల్యవివాహాలపై ఆసక్తి చూపకుండా, బాల్య వివాహాల నిర్మూలనలో అందరు భాగస్వాములు కావాలని ఏటూరునాగారం ఐసీడీఎస్ సీడీపీఓ హేమలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహనా సదస్సు జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఐసీడీఎస్ ఏటూరునాగారం సీడీపీఓ హేమలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల ఎదుగుదలకు అవరోధాలు అని, బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా అనారోగ్యానికి గురవుతారని అన్నారు. 18ఏళ్లు నిండకుండా అమ్మాయిలకు, 21ఏండ్లు నిండకుండా అబ్బాయిలకు వివాహం చేయరాదని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన జిల్లా బాలల పరిరక్షణ విభాగము పరిరక్షణ అధికారి హరికష్ణ మాట్లాడుతూ వివాహాల సమయం అయినందువల్ల అత్యధికంగా గ్రామీణ ప్రాంతాలు ఉన్న మన ములుగు జిల్లా లో బాల్య వివాహాలను అరికట్టే ఉద్దేశంతో కార్యాచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నిరోధానికి బాల్య వివాహ నిరోధక అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల సంపూర్ణ సహకారంతోనే బాల్య వివాహాల నిర్మూలన సాధ్య పడుతుందని అన్నారు. అనంతరం బాలసదనం



సూపరింటెండెంట్ సుమతి మాట్లాడుతూ ములుగు జిల్లాలో 7నుంచి 18 ఏండ్లలోపు బాలికల కోసం బాలసదనం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో బాలికలకు ఉచిత భోజన వసతి సౌకర్యం ఉందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ పరిధిలో ఎవరైనా అనాథ బాలికలు లేదా పాక్షిక అనాథ బాలికలు లేదా పోషణ సామర్థ్యం లేని తల్లితండ్రులు ఉన్న పిల్లలు లేదా ఇతర ఇబ్బందుల్లో ఉన్న పిల్లలు ఉన్నట్లయితే అటువంటి వారికి బాలల సంక్షేమ సమితి ఆదేశాలతో వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశం పొందుటకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నబోయినపల్లి సెక్టార్ సూపర్వైజర్ వసంత,ఏటూరునాగారం మరియు కన్నాయిగూడెం మండలాలలోని వివిధ సెక్టార్ల పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



చట్టాల పునరుద్ధరణ కోసం పోరాడాలి

ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ-ములుగు

మేడే పోరాట స్పూర్తితో తొలగించిన కార్మిక చట్టాలు పునరుద్ధరణ కోసం పోరాడాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో 138వ మేడే వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పోరాడితేనే కార్మికుల కష్టాలు తీరుతాయని అన్నారు. ఇప్పటికే కేంద్రంలోని మతోన్మాద బిజెపి పార్టీ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్స్ తీసుకు వచ్చారని అన్నారు. అందుకే తొలగించిన కార్మిక చట్టాలను సాధించుకోవడానికి మేడే పోరాట స్పూర్తితో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని అన్నారు.ప్రతీ గ్రామంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఇంజం కొమురయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఎండి అంజద్ పాష,భోడ రఘు, హమాలీ నాయకులు,వడి సంపత్, ఇనుముల రఘు, పాల్గొన్నారు.



అటవీ జంతువులను వేటాడితే జైలుకే

పలిమెల ఎస్సై తమాషారెడ్డి

నవతెలంగాణ-పలిమెల

వేటగాళ్లు అటవీ జంతువుల కోసం ఉచ్చులు, విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పలిమెల ఎస్సై తమాషారెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని మోదెడు గ్రామస్తులతో పలిమెల పోలీసులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ ప్రజలందరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, కొత్తవారు, అనుమానితులు గ్రామంలోకి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్నికల సందర్భంగా పోలీసు పార్టీలు అటవీ ప్రాంతాల్లో కూంబింగ్‌లు నిర్వహిస్తున్నాయని, వీరితో పాటు అటవీ అధికారులు సైతం అటవీ సంరక్షణ కోసం రాత్రిపగలు అడవుల్లో తిరుగుతుంటారని, వేటగాళ్లు జంతువుల కోసం ఉచ్చులు, విద్యుత్ తీగలు అమరిస్తే ప్రమాదం బారినపడే అవకాశమున్నందున వేటను మానుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వేటగాళ్లను పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం పంకెన గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై వారిని అభినందించి డ్రైవర్లు లైసెన్స్, పత్రాలను సరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, టీఎస్-ఎస్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

జనజాతర బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే జన జాతర భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారని, ఈ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. సోమవారం రేగొండ జన జాతరసభ ప్రాంగణంలో ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు మండల కేంద్రంలో నిర్వహించబోయే జనజాతర బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఏఐసీసీ ఇంచార్జీ దీపాదాస్ మున్షి, జాతీయ నాయకులు రోహిత్ చౌదరితో పాటు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు.



సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ

కాంగ్రెస్ రేగొండ మండల కేంద్రంలో నిర్వహించే జన జాతర భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని జిల్లా ఎస్పీ కిరణ్ కారే సోమవారం సాయంత్రం పరిశీలించారు. సభా ప్రాంగణంతో పాటు హెలిప్యాడ్ దిగే స్థలాన్ని జిల్లా ఎస్పీ కిరణ్ కారే అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ దిగే ప్రాంతం వద్ద వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, చిట్యాల సీఐ దగ్గు మల్లేష్‌యాదవ్, ఎస్సై ఎస్ రవి కుమార్ ఉన్నారు.

పిడుగుపాటుతో రైతు మృతి

వర్షం లేకుండానే ఉరుములు మెరుపులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా ఏటూరునాగారంలో వర్షం లేకుండానే ఎర్రటి ఎండలో పిడుగుపడడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మండలంలోని ఎక్కెల గ్రామానికి చెందిన యువరైతు దుబ్బ ఉపేందర్ (26) సోమవారం సాయంత్రం గాలి దుమారం ఉరుములు మెరుపులు రావడంతో కళ్లంలోని వడ్లపై బర్కాలు కప్పడానికి వెళ్లగా ఒక్కసారిగా ఉరుములు ఉరుమడంతో పాటు అతడిపై పిడుగుపడి ఉపేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పిడుగు పడడంతో చుట్టు పక్కల వారు పరుగులు తీశారు. కొద్దిసేపటికి తేరుకొని వచ్చి చూసే వరకు పడిపోయి ఉన్నాడు. ఏటూరునాగారంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు అటవీశాఖలో పార్టుటైం నర్సరీలో వాచర్‌గా పని చేస్తున్నాడు.

ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మంత్రి సీతక్క



నవతెలంగాణ-ములుగు

ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 9గంటల నుంచే భానుడు తన ఉగ్రరూపాన్ని చూపుతున్నాడని, కూలీ పనులకు వెళ్లే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరగుతున్న ఉష్ణోగ్రతలు వద్దులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు.

అంగన్‌వాడీలో వార్షికోత్సవం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ సెక్టార్ పరిధిలోని పలుగుల గ్రామా లలోని రెండో అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో సోమవారం వార్షి కోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ ఉమ హేశ్వరి మాట్లాడుతూ 3నుంచి ఆరేండ్ల పిల్లల తలిదండ్రులకు అభివద్ధి కార్డులను అందజేశారు. ప్రీస్కూల్ మెటీరియల్స్‌ను తల్లులకు చూపించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మహేశ్వరితో పాటు ఆయా ఆశావర్కర్లు తల్లులు పాల్గొన్నారు.



కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో సోమవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశ 500మెగావాట్ల ప్లాంట్‌లో బాయిలర్ ట్యూబులు లీకేజీ కావడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. సాంకేతిక లోపాన్ని సరి చేసేందుకు జెన్‌కో ఇంజనీరింగ్ అధికారులు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు.



మాజీ ఎంపీటీసీ గండ్ర భీమారావు మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే జీఎస్‌ఆర్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గండ్ర భీమారావు ఆదివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం మతుని నివాసానికి చేరుకొని మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



గోశాలకు దానా బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రం సమీపంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల మల్లేష్‌యాదవ్-ఉమ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా దానా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన మల్లేష్ యాదవ్ ఉమ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.



మకర తోరణం బహూకరణ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయానికి లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామిడి కోమ లాదేవి-ప్రకాష్‌రెడ్డి దంపతులు, కొడుకు కోడలు రామిడి సునీత-అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మకర తోరణం బహూకరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు పబ్బ సదయ్యగౌడ్, ఆలయ చైర్మన్ మారగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రామిడి కోమలాదేవి-ప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు బైరగాని కుమారస్వామి గౌడ్, చుక్క రవిగౌడ్, మార్క గోపాల్ గౌడ్, పబ్బ శేఖర్‌గౌడ్, పబ్బ కుమార్‌గౌడ్, పబ్బ రమేష్‌గౌడ్, పబ్బ రాముగౌడ్ పాల్గొన్నారు.

అదుపుతప్పి గుంతలో ట్రాక్టర్ బోల్తా

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో ఆదివారం రాత్రి సెంట్రింగ్ లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమా దంలో ట్రాక్టర్‌పై కూర్చున్న పరిమి మహంకాళి అనే వ్యక్తికి కుడికాలు విరిగింది. ఇషాన్‌కు చేయి విరిగింది. వరంగల్ కాజీపేట నుంచి కాటారం వైపు సెంట్రింగ్ లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ గాంధీ నగర్ వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన గల కాలువలో పడింది. గాయాలపాలైన వారిని స్థానికులు 108లో ఆస్పత్రికి తరలించారు.

జన జాతరకు తరలి రావాలి

నవతెలంగాణ-శాయంపేట

రేగొండ మండల కేంద్రంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే జన జాతర సభకు మండల పరిధిలో 24 గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు వేలాది సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ పిలుపునిచ్చారు. మండలంలోని పత్తిపాకలో సోమవారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వైద్యుల వెంకటరాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపిటిసి గజ్జి ఐలయ్య, నాయకులు ముస్కుల నరేష్ రెడ్డి, చిట్టిరెడ్డి జంగారెడ్డి, ఎండి.వలి హైదర్, ప్రభాకర్ రెడ్డి, ఐరబోయిన రాజు, తుడుం రవి, లింగచారి, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకం

సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్

నవతెలంగాణ-భూపాలపల్లి

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకమని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికలల్లో ఓటరు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూసేందుకు, మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు వారి విధులను పకడ్బందీగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్‌లు మాక్ పోలింగ్, పీఓ డైరీ చెక్ చేయాల్సి ఉంటుదని, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, గ్రీన్ పేపర్ సీల్స్



మొదలైన వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో సిపిఓ శామ్యూల్, మత్యశాఖ అధికారి అవినాష్, మైక్రోఅబ్జర్వర్లు పాల్గొన్నారు.

'గండ్ర కోట సుధీర్ సేవా ఫౌండేషన్' ఆధ్వర్యంలో

బాధితులకు నిత్యవసర సరుకులు అందజేత

నవతెలంగాణ-ములుగు

కొత్తూరు గ్రామంలో కస్తూరి లక్ష్మీ కుటుంబం, కస్తూరి ఐలేష్ కుటుంబం, కస్తూరి నాగార్జున కుటుంబం పలువురి నిరుపేదల ఇండ్లు విద్యుత్ ప్రమాదంతో దగ్ధం కాగా స్థానికులు ఘటన జరిగిన విషయాన్ని పలువురు సోషల్ మీడియాలో పెట్టడం ద్వారా వెంటనే స్పందించిన గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గండ్రకోట సుధీర్ యాదవ్ మంగళవారం ఘటన స్థలానికి చేరుకొని జరిగిన వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ఆ కుటుంబాలకు మన ధైర్యాన్నిస్తూ మీ కుటుంబాలకు నేను అండగా ఉంటానని ఆ కుటుంబాలకు భరోసా ఇచ్చాడు. సుధీర్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండ్రకోట సుధీర్ మాట్లాడుతూ వేసవి కాలం చాలా తీవ్రతరం అవుతుంది కనుక ములుగు జిల్లాలో ఉన్న ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కస్తూరి లక్ష్మీ కుటుంబాన్ని కస్తూరి ఐలేష్ కుటుంబాన్ని కస్తూరి నాగార్జున కుటుంబాన్ని ఈ మూడు కుటుంబాలకు రెండు క్వింటాళ్ల బియ్యం, వంట సామాగ్రి, నిత్యవసర వస్తువులు ఆ కుటుంబాలకు సహాయం చేసి కుటుంబాలకు అండగా నిలిచారు. గంటకోట సుధీర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ కుటుంబాలు మీకు మళ్లీ ఏ అవసరము వచ్చినా సుధీర్ ఫౌండేషన్ ఫోన్ చేసి చెప్పగలరని బాధిత కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి జిల్లా నాయకులు గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, ఎంపీపీ



గండ్రకోట శ్రీదేవి సుధీర్, ములుగు కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ వేల్పురి సత్యనారాయణ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షుడు తక్కల్లాపెల్లి రామారావు, నాయకులు సోమా వెంకటస్వామి, అక్కల పోశాలు, బండి రమేష్, సామ కష్ణ రెడ్డి, అప్పని రాంబాబు దొమ్మటి సదయ్య, అక్కల మాదవులు డాక్టర్ సర్వేశ్, కోరే రాజు,చిమ్మ దేవేందర్ రావు కుమారస్వామి, చిమ్మ రవి, దొమ్మటమల్లయ్య, దొమ్మటి రాజమల్లు, అమ్మ కుమార్, కంచ కష్ణ, అడ్డురి రాజు,గార్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-మంగపేట

ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ ఎన్నికల ఇన్చార్జీలు పూజారి సురేందర్, ఇర్సవడ్ల వెంకన్న కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ ఎన్నికల ఇన్చార్జీలు సురేందర్, వెంకన్నలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాగా వీరి సమక్షంలో రాజుపేట గ్రామానికి చెందిన సుమారు 35మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ ఆక రాధాకష్ణ, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీలు పూజారి సమ్మయ్య, మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి



తుమ్మూరి రాంరెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగెర్ల రాజారత్నం, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సంబశివరావ్, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్, మండల ప్రధాన కార్యదర్శి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు కోరారు. సోమవారం మండలంలోని పల్గుల, మద్దులపల్లి, మెట్‌పల్లి, కుదురుపల్లి, ఎడపల్లి గ్రామాల్లో కార్యకర్తల సమ్మేళనాలు నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసపూరితమైన వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారెంటీలు అబద్ధాలని ప్రజలకు అర్థం అయ్యేలా గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,పెండ్యాల మనోహర్, అన్కరి ప్రకాష్, తడకల రమేశ్,యూత్ మండల అధ్యక్షులు అలీంఖాన్, జాగతి మహేష్, పలుగుల మాజీ సర్పంచి లక్ష్మయ్య, గ్రామ



అధ్యక్షులు బర్ల కుమార్, ఆయా గ్రామాల స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓం ప్రకాష్ కు స్వర్ణ నంది జాతీయ పురస్కారం

పర్వతగిరి : మండలం లోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన వాస్తు, జ్యోతిష్య, పురోహితుడు, ఆత్మనంద రాజయోగి కుడికాల ఓం ప్రకాష్ కు స్వర్ణ నంది జాతీయ పురస్కార అవార్డు సినీ నటుడు, సెలబ్రిటీ జబర్దస్త్ అప్పారావు చేతుల మీదుగా అందుకున్నారు. తెలుగు, సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు ఆధ్వర్యం లో హైదారాబాద్ త్యాగరాయ గానసభలో ఉగాదిని జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం 2024 లో ఈ నెల 28 ఆదివారం రోజున మాచవరం ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు సౌజన్యం తో ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మాచవరం ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు నిర్వాహకులు గౌరీ శంకర్, అయోధ్య బాల శ్రీ రాముని పాదుకల లోహ శిల్పి, బ్రహ్మశ్రీ డాక్టర్ పిట్టంపల్లి రామలింగాచారి, సినీ నటులు అశోక్ కుమార్, తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, ఓం ప్రకాష్ సతీమణి హర్షిణి, విశాల్ నందన్, సాన్వి శ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ ను స్థానికులు, ప్రముఖులు తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

శాయంపేట : మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన లడే రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. సోమవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-దామెర

మండలంలో బిఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్ లోకి చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రతిరోజు మండలంలో నుండి ఏదో ఒక గ్రామం నుండి వందల మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోమవారము దామెర మండలంలోని వెంకటాపూర్ గ్రామం నుండి దాదాపు 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు .వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. వీరిలో గోల్కొండ శ్రీనివాస్, గోల్కొండ రజనీకాంత్, బుస రాజు, మూర్తల మధు, బాబురావు, గోల్కొండ రవి, కుమార్ స్వామి, పంచగిరి రాజు ,ఇటికాల బాబురావు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కాశిబుగ్గలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కాశీబుగ్గలో పరపతి సంఘం ఆధ్వర్యంలో బాటసారులకు వేసవి కాలంలో రెండు నెలల పాటు చల్లని నీటితో పాటు దాతల సహకారంతో మజ్జిగ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మజ్జిగ దాతలు కష్ణ-స్వప్న, చంద్రశేఖర్-భవాని దంపతులకు కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ ప్రతినిధులు వంగరి రవి, కోట నగేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులకు విధిగా హాజరు కావాలి

జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ విధులు కేటాయించిన పిఓ, ఎపిఓలు, ఓపివోలకు మే 1, 2, 3వ తేదీల్లో రెండో విడత శిక్షణా తరగతులకు విధిగా హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ తదుపరి పీఓ, ఏపీఓలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని చెప్పారు. మే 1,2 తేదీల్లో పిఓలు, ఏపీఓలకు, 3వ తేదీన ఓపిఓలకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. విధులు కేటాయించిన పిఓలు, ఏపీఓలు ఉదయం 9గంటలకు భూపాలపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపులేదని పేర్కొన్నారు. గైర్హాజరైన సిబ్బందిపై ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. 397మంది పీఓలు, 425 మంది ఎపిఓలు, 789 ఓపిఓలకు శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్మెంట్ అధికారులను ఆదేశించారు.



స్వీప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆసక్తి గల వారందరికీ ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటరు అవగాహనా సదస్సు కార్యక్రమాల్లో భాగంగా జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో (మంగళవారం) జిల్లా పరిషత్, ములుగు కార్యాలయంలో ఉదయం 9గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు, యువతీ యువకులు, యువజన సంఘాలు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, ఇతర ఆసక్తి కలిగిన వారందరూ స్వచ్ఛందంగా రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.



భద్రత చెక్కు అందజేత

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలలో అటాచ్మెంట్‌పై హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దేవయ్య 2023 నవంబర్‌లో అనారోగ్యంతో మృతి చెందాడు. దేవయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన భద్రత నగదును త్వరగా అందేలా కషి చేసి చెక్‌రూపంలో బాధిత కుటుంబానికి మంగళవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో దేవయ్య భార్య శారద వారి కుమారునికి భద్రత చెక్కును జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ దేవయ్య కుటుంబ సభ్యులకు దేవయ్య సేవలకు ములుగు జిల్లా పోలీస్ శాఖ తరపున కతజ్ఞతలు తెలిపారు.



మెడికల్ కిట్లు, ఓఆర్‌ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని ఉపాధి కూలీలు ఎండలో పని చేస్తున్న దృష్ట్యా వారికి ఎండదెబ్బ, గాయాలు అయితే వెంటనే ప్రాథమిక చికిత్స చేసేందుకు మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు మెడికల్‌కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశాకార్యకర్తలు ఉపాధి హామీ పనుల వద్దకెళ్లి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ ఉపాధి కూలీలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, హెల్త్ సూపర్వైజర్ మాశుక్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభకు తరలిన గుడిసె వాసులు

నవతెలంగాణ-శాయంపేట

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం హనుమకొండ హంటర్ రోడ్ లో సిపిఐ ఆధ్వర్యంలో సమావేశానికి మండలంలోని మాందారిపేట గుడిసె వాసులు సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం ఆధ్వర్యంలో సోమవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 16 నెలలుగా చేస్తున్న గుడిసె వాసుల పోరాటంలో భూ పట్టాలు, ఇండ్ల హామీని తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, గుడిసె వాసులు పాల్గొన్నారు.